

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 23 జూన్ 2024 9 పేజీలు


# మరణశయ్యపై మరనేత పరిశ్రమ

- ఉపాధి లేక ఆత్మహత్యలను ఆశ్రయిస్తున్న సిరిసిల్ల నేతన్నలు
- తీవ్ర సంక్షోభంలో సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమ
- కరెంటు సబ్సిడీ తొలగించడంతో గిట్టుబాటుకాని వ్యాపారం
- బతుకమ్మ చీరల బకాయిలు చెల్లించకపోవడంతో వ్యాపారం మానేసిన యజమానులు.
- దిక్కుతోచని స్థితిలో ఆసాములు, కార్మికులు.
- గత ప్రభుత్వంలో బతికించిన బతుకమ్మ చీరల ఆర్డర్.
- ప్రభుత్వం మారడంతో ఆర్డర్లు కరువు.
- మరమగ్గాలను స్క్రాప్ కింద అమ్ముకుంటున్న ఆసాములు
- కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు ఆచరణలోకి వచ్చేది ఎన్నడో...



**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల మరనేత పరిశ్రమ మరణశయ్యపై కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతోంది. ప్రభుత్వ ఆర్డరు లేక ప్రైవేటు ఆర్డర్లు రాక సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమ మరోసారి తీవ్ర సంక్షోభంలో చిక్కుకుపోయింది. ఉపాధి కరవై,కుటుంబ పోషణ భారమై ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నేతన్నలు ఆత్మహత్యల బాట పట్టడం కలవర పెడుతుంది. దశాబ్దాల కిందటి పీడ రోజులు సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమను మళ్లీ చుట్టుముట్టనున్నాయా అన్న ఆందోళన సిరిసిల్ల నేతన్నల బతుకులను ఆగం చేస్తోంది.బట్టను నేసి బతుకు సాగించే నేతన్నలు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలను ఎంచుకునే దీన పరిస్థితి సిరిసిల్లను చుట్టుముట్టుతోంది. ఒకనాడు రాష్ట్రంలోనే నేత పరిశ్రమకు కేంద్రంగా విలసిల్లిన సిరిసిల్ల పట్టణం నేడు ఉపాధి లేక నేతన్నల ఉసురు తీసుకుంటుంది. 2లో

### ఆరోగ్యమే మహాభాగ్యం

## ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### -హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా న్యాయాధికారుల సమీక్షా సమావేశానికి విచ్చేసిన హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నందకు పెద్దపల్లి ప్రిన్సిపల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి డాక్టర్ డి. హేమంత్ కుమార్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లకిడి భాస్కర్, జనరల్ సెక్రటరీ కోటగిరి శ్రీనివాస్, ఇతర న్యాయవాదులు, సుల్తానాబాద్, గోదావరిఖని బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాదులు (మిగతా 2లో)



### ప్రభుత్వ పాఠశాలల్లో

## విద్యార్థుల నమోదు పెరిగేలా చర్యలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత (బాలికలు) పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత (బాలురు) పాఠశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత (బాలికల)పాఠశాలను సందర్శించిన కలెక్టర్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. పాఠశాలలో ఉన్న ప్లే గ్రౌండ్, భోజన శాల, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో స్టాఫ్ వివరాలు, విద్యార్థుల సంఖ్య తెలుసుకున్న కలెక్టర్, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత (మిగతా 2లో)



## ఇసుక ట్రాక్టర్ల వేగానికి కళ్లేమెది...?

- ఇసుక ట్రాక్టర్ల మితిమిరిన వేగం....!నువ్వా..? నేనా..?
- ఇసుక మాఫియాకు రోడ్డు ప్రామాణికాలు చెల్లవా....!
- భయాందోళనలో గ్రామీణులు..!

**సూర్య గంభీరావుపేట** 8లో



### మోసపూరిత వాగ్దానాలతో

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### -నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్

**సూర్య కోరుట్ల** 8లో



# మరణశయ్యపై మరనేత పరిశ్రమ

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ఒకనాడు చీరలు,టవళు, లుంగీలు,లాంటి ఎన్నో రకాలైనటువంటి వస్త్రాలను నేస్తూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ చుట్టుపక్కల రాష్ట్రాలకు సైతం తమ ఉత్పత్తులను ఎగుమతులు చేస్తూ వేలాది మందికి ఉపాధి కల్పించేది. సుమారు 30 వేలకు పైగా పవర్ లూమ్ లతో రాష్ట్రంలోనే అతిపెద్ద వస్త్ర ఉత్పత్తి కేంద్రంగా సిరిసిల్ల కొనసాగింది. కాలక్రమేన సొంతంగా మార్కెట్ ను చేసుకొనే ఉత్పత్తులను వదిలివేసి, జాబ్ వర్క్ పై పాలిస్టర్ మతకరకం తెల్ల బట్టను ఉత్పత్తి చేయడం ప్రారంభించడంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కీర్తి మసకబారడం ప్రారంభించింది. ఈ నేపథ్యంలో 15 సంవత్సరాల క్రితం పవర్లూమ్ పరిశ్రమకు ఆర్డర్లు లేక తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయింది. ఆనాడు వందల మంది నేత కార్మికులు ఉపాధి కరువై,ఆత్మహత్యల బాట పట్టడం దేశంలోనే చర్చనీయాంశమైంది. ప్రతి ఉదయం ఎవరో ఒకరు ఆత్మహత్య చేసుకోవడం నిత్య కృత్యంగా మారిన దయనీయ పరిస్థితులను నాటి వస్త్ర పరిశ్రమ ఎదుర్కొంది. ఈ క్రమంలోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం, సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ దయనీయ పరిస్థితులను ఉద్యమ కాలంలో గమనించడం లాంటి పరిణామాలతో కొత్తగా కొలువుదీరిన టిఆర్ఎస్ ప్రభుత్వం సిరిసిల్ల నేతన్నల కోసం బతకమ్మ చీరల పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకంతో సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమ కొత్తపుంతలు తొక్కింది. చేతినిండా పని, మంచి వేతనాలు లభించడంతో గత ఏడు ఎనిమిది సంవత్సరాలుగా సిరిసిల్లలో ఆత్మహత్యలు ఆగిపోయి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నది నిర్వివాదం. అయితే ప్రభుత్వ ఆర్డర్లలోను కొంత అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. వందల కోట్ల ప్రభుత్వ ఆర్డర్ల ద్వారా కొంతమందికి మాత్రమే ప్రయోజనం చేకూరుతోందని నేతన్నలతోపాటు ప్రతిపక్షాలు విమర్శించాయి. అయినా ప్రభుత్వ ఆర్డర్లు పెద్ద ఎత్తున ఉండడంతో నేతన్నల ఉపాధికి మాత్రం కొదవ లేకుండా పోయింది.గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో బతుకమ్మ చీరల ఆర్డర్ ను కొత్త ప్రభుత్వం నిలిపివేసింది. అప్పటివరకు కేవలం ప్రభుత్వ ఆర్డర్లపైనే నెట్టుకొస్తున్న సిరిసిల్ల నేత పరిశ్రమ ఈ పరిణామంతో తలకిందులైంది.గత ఏడు సంవత్సరాలుగా కేవలం ప్రభుత్వ ఆర్డర్లపైనే ఆధారపడడంతో ప్రైవేట్ ఆర్డర్లు రావడం పూర్తిగా ఆగిపోయింది. ఈ నేపథ్యంలో చేయడానికి పని లేక, నేతన్నల బతుకులు ఆర్థికంగా చిన్నాభిన్నం అవుతున్నాయి.

### - గుదిబండగా మారిన ప్రభుత్వ బతుకమ్మ చీరల బకాయిలు

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు బతుకమ్మ చీరలకు సంబంధించి ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు సుమారు 300 కోట్ల వరకు ఆగిపోవడంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ స్తంభించిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ 50 కోట్ల మేర బకాయిలు చెల్లించినప్పటికీ వస్త్ర పరిశ్రమ సంక్షోభం నుంచి బయటపడలేదు. ప్రభుత్వ ఆర్డర్లు లేకపోవడంతో కొత్తగా ప్రైవేటు వ్యక్తుల ఆర్డర్లకు పనిచేద్దామన్నా, పెట్టుబడి లేక యజమానులు వ్యాపారాన్ని పూర్తిగా నిలిపివేశారు. దీంతో మూడు అంచెల వ్యవస్థ ఉన్న సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో దిగువన ఉన్న ఆసాములు,కార్మికులు ఉపాధి లేక వీధిన పడుతున్నారు. గత ఆరు నెలలుగా సిరిసిల్లలోని పవర్లూమ్ లు పూర్తిగా మూగపోవడంతో రెక్కాడితే గాని డొక్కాడని నేతన్నల కుటుంబాలు ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. దీంతో కుటుంబంలో గొడవలు పెరిగిపోయి ఆత్మహత్యలను ఆఖరి మార్గంగా నేత కార్మికులు ఎంచుకుంటుండడం శోచనీయం.

### - మూలిగే నక్కపై తాటి పండులా మారిన కరెంటు సబ్సిడీ నిలిపివేత



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఆర్డర్ల కొరత ఒకవైపు వేధిస్తుండగానే కరెంటు సబ్సిడీపై ప్రభుత్వ అధికారులు తీసుకున్న నిర్ణయం పరిశ్రమపై మూలిగే నక్కపై తాటి పండు చందంగా తయారైంది. అంతో ఇంతో అరకొరగా నడుస్తున్న పవర్లూమ్ పరిశ్రమ వ్యాపారానికి కరెంటు సబ్సిడీ నిలిపివేత పెను శాపంగా మారింది. పది హెచ్పీలకు మించి విద్యుత్ వినియోగంపై సబ్సిడీని ఎత్తివేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. వస్త్ర పరిశ్రమలో 10 హెచ్పి ల వరకు విద్యుత్ వినియోగంపై 50 శాతం సబ్సిడీ ఇవ్వాలన్న జీవో పాతదే అయినప్పటికీ గత ప్రభుత్వంలో అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంతో అందరికీ విద్యుత్ సబ్సిడీ కొనసాగింది. అయితే ఇటీవల కోర్టు తీర్పు మేరకు ఎస్ ఎస్ ఐ యూనిట్లకు విద్యుత్ సబ్సిడీ తొలగించడంతో పాటు, 10 హెచ్పి ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగిస్తున్న పవర్లూమ్ పరిశ్రమలకు కూడా సబ్సిడీని నిలిపివేశారు. దీంతో యూనిట్కు నాలుగు రూపాయల నుండి 8 రూపాయలకు విద్యుత్ చార్జీలు పెరిగిపోయాయి. ఇలాంటి పరిస్థితుల్లో వస్త్ర వ్యాపారం గిట్టుబాటు కాక పవర్లూమ్ పరిశ్రమను నడపడం లేదు. మరోవైపు అప్పులకు వడ్డీలు కట్టలేక చిన్నాచితక ఆసాములు తమ పవర్లూమ్ మగ్గాలను స్క్రాప్ కింద అమ్ముకుంటున్నారు.

### - కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు ఆచరణలోకి వచ్చేది ఎన్నడో...

రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్ల పవర్లూమ్ పరిశ్రమను అన్ని విధాల ఆదుకుంటామని హామీలు గుప్పించింది. గత ప్రభుత్వం కంటే మెరుగైన పాలసీలు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి అమలు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు,ఆ పార్టీ జాతీయ నేతలు కూడా సిరిసిల్లలో ప్రెస్ మీట్ లు పెట్టి మరి హామీ ఇచ్చారు. నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకోవద్దని తాము త్వరలోనే కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపుతామని భరోసానిచ్చారు. అయితే ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తున్నా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధి కోసం ఎలాంటి పథకాలు ప్రారంభించలేదు. దీనికి తోడు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన బతుకమ్మ చీరల పథకం కూడా రద్దు చేయడంతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయింది. బతుకమ్మ చీరలు ప్రవేశపెట్టేనాటికి 30,000గా ఉన్న పవర్లూమ్ మగ్గాలు నేడు 20,000 కంటే దిగువకు తగ్గిపోవడం పరిశ్రమలో ఉన్న సంక్షోభాన్ని సూచిస్తోంది. ఉన్న మగ్గాలు కూడా గత ఆరు నెలలుగా పని లేక మూతపడడంతో నేతన్నల బతుకులు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయి. ప్రభుత్వం కొంత మేరకు పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కు సంబంధించిన ఆర్డర్ ఇచ్చినప్పటికీ,అందులో సింహభాగం టెక్స్టైల్ పార్కులోని పరిశ్రమలకే అందింది.సిరిసిల్లలోని పాత తరం పవర్లూమ్ లపై ఉత్పత్తి అయ్యే గుడ్డకు ప్రభుత్వ ఆర్డర్లు లేకపోవడంతో పవర్లూమ్ పరిశ్రమ బంద్ కొనసాగుతోంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకునేందుకు చర్యలు చేపట్టకపోతే నేతన్నల ఆత్మహత్యలు పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం అవుతోంది.



## ఎక్లాస్పూర్ పాలకేంద్రం అధ్యక్షుడిగా మారుపాక రాజు 10వ సారి ఎన్నిక

### -రాజు ఎన్నిక పట్ల పాల ఉత్పత్తిదారుల హర్షం

**సూర్య సైదాపూర్**

కరీంనగర్ డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్ రావు సహకారంతో పాల కేంద్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకొస్తానని అధ్యక్షులు మారుపాక రాజు తెలిపారు.శనివారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఎగ్లాస్పూర్ గ్రామ పాలకేంద్రం ఎన్నికలు రూట్ సూపర్వైజర్ తొంటా ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షులుగా మారుపాక రాజు ముదిరాజ్ 10వసారి ఎన్నిక కాగా,డైరెక్టర్లుగా తాడవేణి రమేష్,తాడవేణి చిన్న రమేష్ లు ఎన్నికయ్యారు. మరోసారి అధ్యక్షుడిగా మార్పక రాజు ఎన్నిక కావడం పట్ల పాల ఉత్పత్తిదారులు హర్షం



వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు రాజు మాట్లాడుతూ పాలఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వర్ రావు అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారని,వారి సహకారంతో బోర్డు డైరెక్టర్ గాఉంటూ మరింత ముందుకు వెళ్తామన్నారు .వ్యవసాయంతో పాటు రైతులు పాడి పరిశ్రమను పెంపొందించుకోవాలని, పాడి పరిశ్రమతో రైతులు మరింత ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చుని రాజు రైతులకు పిలుపునిచ్చారు. తన ఎన్నికకు సహకరించిన పాల ఉత్పత్తిదారులకు డైరెక్టర్లకు,ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సంతపురి కార్తీక్ రెడ్డి,మర్రి సంపత్,మర్రి తిరుపతి,బొల్లవేణి సతీష్,మోరే భూమయ్య, గంగరవేణి శ్రీధర్,కార్యదర్శి అశోక్, సహాయకులు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు. తన ఎన్నికకు సహకరించిన డైరెక్టర్లకు పాల ఉత్పత్తిదారులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం... ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి...

(మొదటి పేజి తరువాయి)

ఘన స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం కోర్టు ప్రాంగణంలో మొక్కను నాటారు. కోర్టు ప్రాంగణంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, జిల్లా వైద్యారోగ్య శాఖ సహకారంతో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును హైకోర్టు జడ్జి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవుని ఆశీర్వాదంతో పెద్దపల్లిలో హెల్త్ క్యాంప్ ప్రారంభించే అవకాశం కలగడం తనకు సంతోషంగా ఉందని, మంచి ఆరోగ్యం ప్రతి మనిషికి అవసరమైన ప్రాథమిక అంశమని, మహాత్మా గాంధీ చెప్పినట్లు మనిషికి అసలైన సంపద మంచి ఆరోగ్యంగా ఉండటమేనని, బంగారం వెండి ఆభరణాలు కాదని అన్నారు. దేశ జనాభా యొక్క ఆరోగ్య స్థితిగతులు ఆ దేశ అభివృద్ధిని సూచిస్తాయని, ఆరోగ్యవంతమైన ప్రజలు విద్య, ఉపాధి, అభివృద్ధి అంశాలలో ముందుంటారని అన్నారు. కరోనా మహమ్మారి అనంతరం ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యత ప్రతి ఒక్కరికి మరింత తెలిసిందని తెలిపారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్యం అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయుష్మాన్ భారత్ వంటి వివిధ కార్యక్రమాలను సైతం అమలు చేయడం జరుగుతుందని అన్నారు. మనిషికి వచ్చే వ్యాధులను ముందస్తుగానే గుర్తిస్తే వాటిని త్వరితగతిన సరైన చికిత్స అందించి నయం చేయవచ్చని హైకోర్టు జడ్జి తెలిపారు. హై బీపీ, హై కొలెస్ట్రాల్ వల్ల కూడా ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, మనం రెగ్యులర్ గా హెల్త్ చెకప్ నిర్వహించు కోవడం చాలా మంచిదని పేర్కొన్నారు. ఆసుపత్రికి ప్రజలు చాలా నమ్మకంతో తమ వ్యాధులను నయం చేస్తారని డాక్టర్లపై అమితమైన విశ్వాసంతో వస్తారని, సమాజంలో డాక్టర్లను దేవుడు స్థాయిలో గౌరవం అందిస్తారని జడ్జి తెలిపారు. మానవ సేవే మాధవ సేవ అనే అంశాన్ని ఎల్లప్పుడూ వైద్యులు గుర్తుంచుకుంటూ విధులు నిర్వహించాలని హైకోర్టు జడ్జి సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఉన్నతాధికారులు ఏసీపీ జి. క్రిష్ణ, సి.ఐ. క్రిష్ణ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార, ఇతర వైద్య అధికారులు, స్టాఫ్ నర్సు, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మశిస్ట్, ఏ.ఎన్.ఎంలు, ఆశా కార్యకర్తలు, సంబంధిత అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర సభ్యులు ఈ.వెంకటేశ్వర్ రావు, జిల్లా చైర్మన్ రాజగోపాల్, వైస్ చైర్మన్ తూము రవీందర్, ఇతర సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగేలా చర్యలు

(మొదటి పేజి తరువాయి)

(బాలుర) పాఠశాలను సందర్శించిన కలెక్టర్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన టాయిలెట్స్ నిర్మాణ పనులను తనిఖీ చేశారు. పాఠశాల ల్లోని మైదానం స్లోప్ గా ఉండేలా చర్యలు తీసుకొని వర్షపు నీరు ఆగకుం డా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమీషనర్ వెంకటేష్, మండల విద్యాశాఖ అధికారి బాలుర పాఠశాల హెడ్మాస్టర్ సురేందర్, బాలికల పాఠశాల హెడ్మాస్టర్ టి.అరుణ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్స్ స్రవంతి, రజిని, మెప్మా డిఎంసి మౌనిక, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు సేవా పథకాలకు ఎంపికైన జిల్లా పోలీసులు

### -అభినందించిన ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించి నందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలీస్ పతకాలకు జగిత్యాల జిల్లాలో పనిచేస్తున్న పలువురు పోలీసు లు ఎంపికయ్యారు. పోలీస్ పతకాలకు ఎంపిక అయినవారిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు. విధినిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే పోలీస్ అధికారులకు దానంతటదే గుర్తింపు వస్తుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.కోరుట్ల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏ ఎస్ ఐ అలీముద్దీన్ (ఉత్తమ సేవ పథకం), జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెచ్ సి నసీర్ ఖాన్(ఉత్తమ సేవ పథకం), జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏ ఎస్ ఐ వేంకటేశ్వర రావు (సేవ పథకం),కథలాపూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ రాజశ్రీ (సేవ పథకం),డి సి ఆర్ బి జగిత్యాల విధులు నిర్వహిస్తున్న హెచ్ సి–రాజేంద్రప్రకాష్ (సేవ పథకం), రిజర్వ్ పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న హెచ్ సి–గంగారాం (సేవ పథకం),రిజర్వ్ పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న హెచ్ సి–సత్తయ్య (సేవ పథకం) లు పోలీస్ పథకాలు అందుకోనున్నారు.

# పెన్షన్‌లు ఇంకెప్పుడిస్తారు...? ఎమ్మెల్యేకు పట్టింపులేదా.?

## తిమ్మాపూర్‌లో నిరసన తెలిపిన బీజేపీ నాయకులు

సూర్య తిమ్మాపూర్



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరు నెలలైనప్పటికీ పెన్షన్ లపై ఇంకా సరైన నిర్ణయం తీసుకోకుండా ఇంకెప్పుడిస్తారని డిమాండ్ చేస్తూ తిమ్మాపూర్ బీజేపీ నాయకులు మండల పరిషత్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు.వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు సంబంధించిన పెన్షన్ లు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ శనివారం బీజేపీ మండల శాఖ పక్షాన నిరసన కార్యక్రమం చేపట్టారు. సుమారు గంటపాటుగా జరిగిన కార్యక్రమానంతరం ఎంపీడీవో విజయ్ కుమార్ కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తానని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని ఆరోపించారు.గత ప్రభుత్వం ఇచ్చినటువంటి పెన్షన్ లకు అదనంగా ఇస్తామని, పాతవి ఇవ్వకుండా కొత్తవాటికి అనుమతి ఇవ్వకుండా అర్హులైన వారిని ఇబ్బంది చేయడం చాలా దారుణమైన విషయమని అన్నారు.ప్రతీ నెలా వచ్చే పెన్షన్ ల మీద ఆదారపడే వారికి ప్రభుత్వం నిర్లక్ష్యం గా వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల అమలు విషయంలో భాద్యతగా ఉంటానని ఎన్నికల ముందు బాండ్ పేపర్ తో హామీ ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పెన్షన్ ల విషయంపై లబ్ధిదారులకు సమాధానమివ్వాలని డిమాండ్ చేసారు. పెన్షన్ ల విషయంలో లబ్ధిదారులెదుర్కుంటున్న విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీడీవో తో పేర్కొన్నారు.ప్రభుత్వం స్పందించని పక్షంలో పార్టీ తరపున మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి, ఓబీసి మోర్చా అధ్యక్షులు దుర్సెట్టి రమేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు కంది రాజేందర్ రెడ్డి, నాయకులు ఉప్పులేటి జీవన్, ఎడ్ల భూంరెడ్డి, వీణవంక అంజయ్య, ఉప్పులేటి చిరంజీవి, కూన సంపత్, పట్నంశెట్టి ప్రణేష్, అరవింద్, పుట్ట ఓంకార్, సూద్దాల సతీష్, బూర్గు శ్రీనివాస్ రెడ్డి, కోరెపు లక్ష్మణ్, పెందోట అనంతచారి,అందె శేఖర్, అనిల్ తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

---

### జిల్లా ఇంఛార్జి మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి

# సమస్యల పరిష్కారించడంలో విఫలమయ్యారు

### -కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 6 నెలల 15 రోజులు గడిచిపోయింది... జిల్లా ఇంఛార్జి మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి... ఇక్కడి సమస్యల పై ఒక్క సారి కూడా సమీక్ష సమావేశం నిర్వహించలేదనీ ..సమస్యల పరిష్కారించడంలో విఫలమయ్యారని కరీంనగర్ బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తామని... దరఖాస్తులు బుట్ట దాఖలు చేశారు... అర్హులైన వారిలో 40 శాతం మందికి గృహ జ్యోతి... 5 వందలకు సిలిండర్ పథకాలను అమలు చేయడం లేదు ,మహిళలకు ఇస్తామన్న 2500 రూపాయల పథకం ఏమైంది... వర్షాకాలం ప్రారంభమైంది... సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశముంది... గత వర్షాకాలంలో తెగిపోయిన కుంటలు... చెరువుల మరమ్మతుల పై... ఇప్పటికైనా సమీక్ష సమావేశం నిర్వహించాలి అని అన్నారు  కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆపారు..ఇప్పటికైనా ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ ప్రాంత సమస్యలు... అభివృద్ధి... సంక్షేమ పథకాల అమలు పై 2 నెలలకు ఒకసారి సమీక్షించాలిపట్టణాలను అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీని తీసుకువచ్చింది... నాటి సీఎం కేసీఆర్ సూచన మేరకు నాటి ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ఇక్కడి ఎమ్మెల్యే గంగుల కమలాకర్లు ఢిల్లీకి వెళ్లి కరీంనగర్కు అర్హత లేకున్నా స్మార్ట్ సిటీ హోదాను తీసుకువచ్చారు... కరీంనగర్ స్మార్ట్ సిటీ లో నాటి సీఎం కేసీఆర్ నాటి ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ల పాత్ర కీలకం అని అన్నారు. తోటి కార్పొరేటర్ గా ఉన్న బండి సంజయ్ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం లో ఉన్నత స్థానంలో ఉండడం పట్ల గర్విస్తున్నాం ... బండి సంజయ్ ప్రధాని దగ్గరి మనిషిగా కరీంనగర్ అభివృద్ధికి కృషి చేయాలి ...ఎంపీగా మొదటి టర్మ్ లో బండి సంజయ్ మున్సిపల్ విషయంలో ఇప్పటివరకు జోక్యం చేసుకోలేదు... ఈ నిధులకు ఇంకొక సంవత్సరం ఎక్స్టెన్షన్ తేవడంతో పాటు కరీంనగర్ మున్సిపల్ పంపించిన 18 వందల కోట్లలో మిగతా ఎనిమిది వందల కోట్లను మంజూరు చేయించాలి అని అన్నారు. 29 మంది టిఆర్ఎస్ కార్పొరేటర్లు గంగుల కమలాకర్ వెంటే ఉన్నారు... తోటి కార్పోరేటర్ గా ఉన్న బండి సంజయ్ ఉన్నత పదవి చేపట్టాడని శుభాకాంక్షలు తెలిపానే తప్ప ఇందులో రాజకీయ కోణం లేదనీ అన్నారు.ఇట్టి ప్రెస్ మీట్ లో బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి ,యూత్ అధ్యక్షులు దీకొండ కుల్దీప్ వర్మ , యూత్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ , మైనార్టీ అధ్యక్షులు మీర్ షౌకత్ , కరీంనగర్ నియోజకవర్గంబిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, 37వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆరె రవి గౌడ్ , 55వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్తినేని శ్రీనివాస్  పాల్గొన్నారు.

---

# గన్నేరువరం నుండి కరీంనగర్‌కు బ్రిడ్జి ఏర్పాటు చేయండ

### -బ్రిడ్జి జేపీసీ అధ్యక్షుడు సంపతి ఉదయ్ కుమార్

సూర్య గన్నేరువరం



గన్నేరువరం నుండి కరీంనగర్ కు బ్రిడ్జి ఏర్పాటు చేయాలని బ్రిడ్జి జేపీసీ అధ్యక్షుడు సంపతి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు శనివారం కరీంనగర్ లోని  బిజెపి పార్టీ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గన్నేరువరం నుండి కరీంనగర్ కు కేవలం తొమ్మిది  కిలోమీటర్ల దూరం మాత్రమే ఉంటుందని లోయర్ మానే డ్యాం వలన కరీంనగర్ కు వెళ్లాలంటే 40 కిలోమీటర్లు తిరిగి ప్రయాణం చేయవలసి వస్తుందన్నారు. ఈ మార్గానికి సరైన రోడ్డు లేక విద్యార్థులు రైతులు ప్రజలు తమ అవసరాల కొరకు వెళ్లాలంటే నానా పాట్లు పడాల్సి వస్తుందన్నారు. సరైన వైద్యం అందక ఎందరో ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ప్రజల సౌకర్యార్థం కొరకు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని  బ్రిడ్జి జేపీసీ అధ్యక్షుడు సంపతి ఉదయ్,  సభ్యులు సంపతి ఉదయ్ కుమార్, పుల్లెల జగన్ మోహన్, పుల్లెల రాము, బామండ్ల రవీందర్, సోమిరెడ్డి రఘునాథ్ రెడ్డి, కటుకం తిరుపతి, కాంతాల కృష్ణారెడ్డి ,కొలుపుల వేణు, ఘర్షకుర్తి ప్రవీణ్ ,పుల్లెల నరేందర్ ,గుండ వెంకటేష్ ,కూన శ్రీధర్,ఘర్షకుర్తి రామకృష్ణ ,గువ్వల పోచయ్య మామిడిపల్లి లక్ష్మణ్యాకం అంజన్న, మామిడిపల్లి హనుమయ్య కోరారు.దీనిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సానుకూలంగా స్పందించి బ్రిడ్జి నిర్మాణం కొరకు తప్పకుండా కృషి చేస్తానన్నారని తెలిపారు.

---

### నగర పాలక సంస్థ అవినీతిపై

## విచారణకు మంత్రి సిట్ ఏర్పాటు లేఖ రాయాలి

### - రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ రవీందర్ సింగ్

సూర్య కరీంనగర్ ప్రతినిధి



నగర పాలక సంస్థ అవినీతిపై విచారణకు సిట్ ఏర్పాటుతో పాటు మున్సిపల్ పాలక వర్గాన్ని రద్దు చేయాలని కోరుతూ ప్రభుత్వానికి మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ రాయాలని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ రవీందర్ సింగ్ అన్నారు.కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగర అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ రివ్యూను స్వాగతిస్తున్నాం...కానీ అందులో ఆయన చాలా విషయాలను మరిచి పోయారు. స్మార్ట్ సిటీ అభివృద్ధిలో భాగంగా వన్ టౌన్ ఎదురుగా ఉన్న తెలంగాణ తల్లి, మాజీ ఎంపీ చొక్కారావు విగ్రహాలను తొలగించి నేటికీ ఏర్పాటు చేయలేదు.తెలంగాణ తల్లి, చొక్కారావు విగ్రహాలు లేకుండా అధికారులు జంక్షన్ ల డిజైన్ రూపొందించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు తెలంగాణతో తన గురువుగా చెప్పుకునే చొక్కారావులపై ప్రేమ ఉంటే ఎక్కడి విగ్రహాలు అక్కడే యధావిధిగా పెట్టించాలి. లేకుంటే తెలంగాణ తల్లి విగ్రహాన్ని మేమే ఏర్పాటు చేసుకుంటామని అన్నారు. నగరపాలక సంస్థలో చేసిన అభివృద్ధి అవినీతిమయమైందని స్వయంగా మంత్రి పొన్నం ప్రభాకర్ రివ్యూలో చెప్పారు. కానుక నిబంధనలకు విరుద్ధంగా బొమ్మకల్ జంక్షన్ అభివృద్ధికి నిర్ణయం తీసుకున్నా మున్సిపల్ అధికారులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి.స్మార్ట్ సిటీ అభివృద్ధిలో అవినీతి జరిగిందని బండి సంజయ్ ఇదివరకే కేంద్రమంత్రికి ఫిర్యాదు చేశారు. స్మార్ట్ సిటీ అభివృద్ధిలో ఆయన పాత్ర లేదు. కరీంనగర్ కు స్మార్ట్ సిటీ హోదా, నిధులు మాజీ ఎంపీ వినోద్ కుమార్ వల్లే వచ్చాయనీ అన్నారు. ఈ సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

### బస్ స్టేషన్ ఆవరణలో  పుట్టిన చిన్నారికి

## జీవిత కాలపు ఉచిత బస్సు పాస్ అందజేత

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్ బస్ స్టేషన్ ఆవరణలో తేది 16-06-2024, ఆదివారం రోజున  పుట్టిన చిన్నారికి జీవిత కాలపు ఉచిత బస్సుపాస్సును టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ప్రకటించింది. దీనికి సంబంధించి స్థానిక గవర్నమెంట్ మాతా శిశువు ఆసుపత్రిలో చిన్నారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను కరీంనగర్ రీజినల్ మేనేజర్ సుచరిత,డిప్యుటీ రీజినల్ మేనేజర్లు భూపతి రెడ్డి (ఆపరేషన్స్), సత్యనారాయణ (మెకానికల్), కరీంనగర్ బస్ స్టేషన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రజనీకృష్ణ కరీము అధికారులు ఆసుపత్రిలో కలసిఆ చిన్నారికి జీవితకాల బస్సుపాసుతో పాటు, తల్లి దండ్రులకు 14,000/- ఆర్థికసాయం, వస్త్రాలను అందజేసినారు.ఈ సందర్భంగా అధికారులకు వారు అభినందనలు తెలియజేసినారు.

## పన్నులు వసూళ్ళలో జాప్యం చేస్తే చర్యలు

### -మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్

సూర్య జమ్మికుంట



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వార్డు ఆఫీసర్లు,  బిల్ కలెక్టర్ లతో శనివారం మున్సిపల్ కమిషనర్ అయాజ్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో ఇంటి, నల్ల పన్నుల వసూళ్ళలో జాప్యం చేయరాదని, పన్నుల వసూళ్ళలో ఎటువంటి నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకువడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి రోజు మూడు లక్షల రూపాయలలు తప్పనిసరిగా వసూళ్లు చేయాలని, ప్రజలు మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్,వాణి,  వార్డు ఆఫీసర్లు  పాల్గొన్నారు.




సూర్య
www.suryaa.com




# గత పది సంవత్సరాలలో ఎన్ని నిధులు తెచ్చారో చెప్పండి బిఆర్ఎస్ నాయకులారా

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కేంద్రంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కాయత అంజయ్య విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కొండగట్టు, నల్లగొండ, వేములవాడ, దైవదర్శనము నిమిత్తం వస్తే ఓర్వలేని కొంత మంది టిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్లగొండ దేవాలయానికి ఏం చేశారు అని అడిగే ముందు గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ పరిపాలన లో నల్లగొండ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం కి అభివృద్ధికి ఎన్ని నిధులు తెచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు. గత ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన కూడా బీఆర్ ఎస్ పార్టీ నాయకు లకు బుద్ధి రావడం లేదని అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ పై చిల్లర మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని అన్నారు. కొండగట్టుకు 100 కోట్లు ఇస్తానని పంగనామం పెట్టిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కొండగట్టు బస్సు బోల్తా పడి మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించడానికి రాని దౌర్భాగ్యం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని అన్నారు. ఖబర్దార్ మరోసారి మాట్లాడే ముందు మీరు ఏం చేశారో చెప్పి మా పార్టీని అడగాలన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ని ప్రశించే స్థాయి నీది కాదన్నారు నీ స్థాయి ఏంటిదో ముందుగా తెలుసుకోవాలని అన్నారు. చిల్లర మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు ఈ కార్యక్రమంలో యువ మోర్చా మండల అధ్యక్షులు పీసరి నాగరాజు, ప్రధాన కార్యదర్శి గుంటుక అంజి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన పాఠశాల ప్రహరీ గోడ

**-వ్యర్థాలను తొలగించిన మున్సిపల్ సిబ్బంది**

**సూర్య మెట్‌పల్లి**



శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి పట్టణంలోని బంటు పేటలో గల ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ కూలిపోయింది. విద్యార్థులకు పాఠ శాలకు వెళ్లేందుకు ఇబ్బంది ఏర్ప డడంతో మున్సిపల్ సిబ్బంది కూలీల పాఠశాల ప్రహరీ గోడ వ్యర్థాలను తొలగించి మురుగు కాలువ శుభ్రం చేయించి పాఠశాలలోకి వెళ్లేందుకు దానిని ఏర్పరిచారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్, జవాన్ లు ముజీబ్ లు ఉన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యేను పరామర్శించిన కృష్ణారావు

**సూర్య, కోరుట్ల టౌన్**



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భార్య ఇటీవల మరణించగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం హైదరాబాదులోని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. అనంతరం కృష్ణారావు పత్రికల వారితో మాట్లాడుతూ మిత్రుడు మేడిపల్లి సత్యం భార్య ఆకస్మికంగా మరణించడం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారి పిల్లలు ఇతర కుటుంబ సభ్యుల కు భగవంతుడు ఈ సమయంలో మనోధైర్యం ఇవ్వాలని వేడుకుంటున్నట్లు తెలిపారు.

## ప్లాస్టిక్ కవర్లు వాడితే జరిమానా

**-శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్**

**సూర్య మెట్‌పల్లి**



ప్లాస్టిక్ కవర్లు వాడిన, విక్రయించిన జరిమానా విధిస్తామని మున్సిపల్ మున్సిపల్ ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ అన్నారు. శనివారం పట్టణం లోని ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై కమిషనర్ మోహన్ ఆదేశాల మేరకు మున్సి పల్ సిబ్బందితో దాడులు నిర్వహించి ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకొని యజమానులకు జరిమాన విధించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ కవర్స్ వాడరదన్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడినట్లయితే వెయ్యి రూపాయల నుండి 5వేలరూపాయల వరకు జరిమానవిధిస్తామన్నారు. జూట్ బ్యాగ్లను వినియో గించాలని సూచించారు. ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మారు విష్ణు వర్ధన్, జూని యర్ అసిస్టెంట్ రవీందర్, ముజీబ్, పున్నం నాయక్, అశోక్ లు ఉన్నారు.

## వాగులో తాత్కాలిక రోడ్

**సూర్య కోరుట్ల టౌన్**



పట్టణంలోని బతుకమ్మ వాగు అవతలి వైపు ఉన్న మహాలక్ష్మి దేవాలయం, మడెలయ దేవాలయం, ఐదు చేతుల పోచమ్మ దేవాలయాలకు భక్తులు వెళ్లి బోనాలు సమర్పించడం కొరకు వాగులో తాత్కాలికమైన రోడ్ ను శనివారం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ బోనాల పండుగ సందర్భంగా దేవాలయాల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పట్టణంలోని ప్రజలు ఆషాడ మాసం బోనాల పండుగను భక్తి శ్రద్ధతో జరుపుకోవాలని ఆయన కోరారు.

## వాసవి క్లబ్ సేవలు అభినందనీయం

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**- 50 వేల విలువగల 100 స్కూల్ బ్యాగులు, నోట్ బుక్కుల పంపిణీ**

**సూర్య ధర్మపురి**



పేద విద్యార్థులకు సేవ చేస్తున్న వాసవి క్లబ్ మంచిర్యాల వారి సేవ లు అభినందనీయమని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నా రు. శనివారం ధర్మపురి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అడ్మిషన్లు ప్రోత్సహిం చడానికి, పేద విద్యార్థులకు సహాయం చేయడానికి పాఠశాల ఉపాధ్యాయ బృందం, వాసవి క్లబ్, ఇతర దాతల సౌజన్యంతో ఏర్పాటు చేసిన స్కూలు బ్యాగులు, నోట్ బుక్కుల పంపిణీ కార్యక్రమంలో లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 వేల రూపాయల విలువ గల 100 స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమంలో తనను భాగస్వాములను చేసినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఉపాధ్యాయుల కృషిని, వాసవి క్లబ్ వారి సేవలను ఆయన అభినందించారు. నియోజక వర్గంలో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం నుండి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని, విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు గొల్లపల్లి గణేష్, పాలెపు చంద్రమౌళి, రాజేష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, సుముఖ్, పాల్గొన్నారు.

## కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**-కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**సూర్య మెట్‌పల్లి**



కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ పాఠశా లలకు దీటుగా ప్రభు త్వ పాఠశాలలను తీర్చిది ద్దుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ రావు అన్నారు. శనివారం ఆయన కొత్త బస్టాండ్ వద్ద గల ప్రభుత్వ పాఠశాల, కళాశాలను పరిశీలించారు. ప్రభుత్వ కళాశాల భావన నిర్మాణం గత ప్రభు త్వంలో 2018 సంవత్సరంలో ప్రారంభమైందని ఇప్పటికీ భావన నిర్మాణం పూర్తి కాలేదని గత ప్రభుత్వం కళాశాల భావన నిర్మాణం లో అలసత్వం ప్రదర్శించిందని భావన నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా సమస్యను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారు. కళాశాలకు అనుబంధంగా ఉన్న పాఠశాలలో ఎనిమిది మంది ఉపాధ్యాయులకు నలుగురే ఉన్నారని మిగతా నలుగురు ఉపాధ్యాయుల భర్తీ కోసం సంబంధిత అధికారులతో మాట్లాడ్ తానని తెలిపారు.

## భూ వివాదం వద్ద కొనసాగుతున్న పోలీసు పహారా

**సూర్య - కథలాపూర్**

గ్రామస్తులకు, మున్నూరు కాపు కులస్థుల మధ్య సాగుతున్న భూ వివాదం నేపద్యంలో ఆ ప్రదేశం వద్ద పోలీసులు పహారా కాస్తున్నారు. భూమి వద్ద ఎలాంటి గొడవలు జరగకుండా సిఐ సురేష్ బాబు ఆద్వర్యంలో కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. అక్కడికి గ్రామస్తులు రావడంతో తహశీల్దారు ముంతజ్ బుద్దీన్ అక్కడకి చేరుకొని గ్రామస్తులకు సర్ది చెప్పే ప్రయత్నం చేయగా తహశీల్దారు ల మధ్య వాగ్వాదం జరిగింది. దాంతో ఆయన భూమి వద్ద 144 సెక్షన్ ఉందని ఎలాంటి గొడవలు చేసుకోవద్దని ఎదన్న ఉంటే కలెక్టరును గాని ఆర్డిఓ నీ గాని కలిసి సమస్యను పరిష్కరించుకోవాలని వారికి సూచించి వెళ్ళిపోయారు. పోలీసులు అక్కడి నుండి వెళ్లిపోవాలని సూచించిన వెళ్ళకపోవడంతో పోలీసు లు అక్కడే ఉండి పహారా కాస్తున్నారు. ఈ సందర్భంగా కథలాపూర్ , కోరుట్ల, మేడిపల్లి ఎస్సైలు నవీన్ కుమార్, శ్యాం రాజ్, కిరణ్ కుమార్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

## అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలి

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి:**



విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రిన్సిపాల్ లు సమన్వ యంతో పనిచేసి ప్రభుత్వ పాఠ శాలల అభివృద్ధికి కృషి చేయాలని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ధర్మపురిలోని క్యాంపు కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్ లతో శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్ లో వసతులు, అడ్మిషన్లు, భోజన సదుపాయం వంటి పలు అంశాలపై వారితో చర్చించారు. ప్రభుత్వ పాఠశాల్లో ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు.

### జిల్లా పరిషత్ పాఠశాలలో

## మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా

**-కాంగ్రెస్ నాయకులు జువ్వాడి నర్సింగరావు**

**సూర్య కోరుట్ల**



జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాలలో మౌలిక వసతుల కల్ప నకు కృషి చేస్తానని కోరుట్ల నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వా డి నర్సింగరావు అన్నారు. శనివారం కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కోరుట్ల యంగ్ మెన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నర్సింగరావు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నర్సింగరావును పాఠశాల సిబ్బంది శాలువాతో సత్కరించారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు విలేఖరులతో మాట్లాడుతూ పాఠశాలలో బోరు నిర్మాణం, తదితర అభివృద్ధి పనులు, మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. పాఠశాలలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఫోన్ లో సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల యంగ్ మెన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శికారి రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు తిరుమల గంగాధర్ గౌడ్, ఎంబేరి నాగభూషణం, పుప్పాల ప్రభాకర్, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఆడేపు మధు, మచ్చ కవిత గడ్డం, వెంకటేష్, రాజశేఖర్, పాఠశాల హెచ్ఎంఎం భూమయ్య, ఉపాధ్యాయులు ఏ.శ్రీనివాస్, సిహెచ్ కృష్ణరాజన్, సిహెచ్ మోహన్ ప్రసాద్, యూసుఫ్ అలీ, సైఫొదిన్, కృష్ణమోహన్, జమున, కిషన్, రమేష్, భానుమూర్తి, శోభారాణి, జయలక్ష్మి, మూర్తి, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలసిన టిపిసిసి డెలిగేట్

**సూర్య మెట్‌పల్లి**



జగిత్యాల జిల్లా ఎస్పీగా నూత నంగా బదిలీపై వచ్చిన అశోక్ కుమార్ ను టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు శనివారం జిల్లా ఎస్పీ కార్యాల యంలో మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గం లోని పలు సమస్యల గురించి ఎస్పీకి వివరించారు.

# రైతుల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం

## -ఆగస్టు 15 లోపు 2 లక్షల రైతు రుణమాఫీ. -పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతు రుణమాఫీ చేస్తామని క్యాబినెట్ తీర్మానం ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతిగా నిలుస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ లో ఎన్నికల ముందు అప్పటి పిసిసి అధ్యక్షులు ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో రాహుల్ గాంధీ ప్రకటించిన రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు హర్షం వ్యక్తం చేస్తూ, కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కార్యకర్తలతో కలిసి సీట్ల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ పై కేబినెట్ సమావేశం ఏర్పాటు చేసి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జూలై 15 నుండి ఆగస్టు 15 లోపు దశలవారీగా రైతు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటన చేయడం పట్ల సర్వత్ర రైతాంగం సంబరాల్లో మునిగితేలుతుందన్నారు. గత 10 సంవత్సరాల కెసిఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు కనీసం లక్ష రూపాయల రుణమాఫీ చేయకపోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్న ప్పటికీ అందులో మూడు నెలల కాలము



ఎన్నికల కోడ్ తో ముగిసిందని, మిగతా మూడు నెలల్లో ప్రజా పాలన,సంక్షేమ పథకాలపై దృష్టి పెడుతూ సుపరి పరిపాలన కొనసాగిం చింద న్నారు. కాంగ్రెస్ మాట ఇచ్చిందంటే తప్పదని రైతుల్లో ఉన్న విశ్వాసాన్ని, ప్రజల్లో ఉన్న విశ్వా సాన్ని, నిరుపేదల్లో ఉన్న విశ్వాసాన్ని ఎప్పటికీ కోల్పోమన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రాష్ట్ర అప్పు రూ 60 వేల కోట్లు ఉండగా,గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆరున్నర లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అదోపతి చేసిందని మండిపడ్డారు. అందుకుగాను ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రూ 34 వేల కోట్ల వడ్డీ చెల్లిస్తుందని వివరించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే , రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, ఐదు లక్షల నుండి పది లక్షలకు ఆరోగ్యశ్రీ పెంపు, రూ 5 వందలకే గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నామని, జూలై నెలలో ఇందిరమ్మ ఇళ్ల అమలకు శ్రీకారం చుడుతా మన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 80 శాతం వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవించే రైతులు ఉన్నారని వారికి ఈ రుణమాఫీలో సుమారు రూ 2 వేల కోట్ల రుణమాఫీ జరుగుతుందన్నారు. బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీలు అర్థంపర్థం లేని మాటల డ్రామాకు రక్తి కట్టిస్తూ తోడుదొంగల గత పార్లమెంటు ఎన్నికల్లో కలిసి పనిచేసిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల యూనిటీగా పంటలకు బీమా సౌకర్యం కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. ఆరుగాలం కష్టపడి పగలనకా, రాత్రనకా పనిచేసి పంటలు పండించే అన్నదాతలకు రుణమాఫీ మంచి శుభవార్త అంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు నియోజకవర్గ రైతుల పక్షాన ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య నాయకులు పులి ఇంద్రకరణ్ రెడ్డి, రావి సదానందం, బంగారు రమేష్, అల్లందేవేందర్ ,మాదాసి సతీష్, ఎండి ఖలీముద్దీన్,ఈద సత్యనారాయణ రెడ్డి, ఓరుగంటి కొమురయ్య గౌడ్,సబ్బుని రాజమల్లు, శ్రీనివాస్, రమేష్, శివరామకృష్ణ, కిరణ్, మధు, అశోక్ , వేమారెడ్డి,మోహన్, కుమార్, ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మినీ ట్యాంకు బండ్ సందర్శించిన హైకోర్టు జడ్జి

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి పట్టణానికి హైదరాబాద్ హైకోర్టు జడ్జి సూరపల్లి నంద విచ్చేసిన సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పూల బొకే శాలువతో స్వాగతం పలి కారు. ఈ సంద ర్భంగా గౌరవ జడ్జితో కలిసి చైర్ పర్సన్ దాసరి మమత రెడ్డి పెద్దపల్లి పట్టణంలోని కంచర్ బావి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో పూజ అనంతరం స్థానిక మినీ ట్యాంక్ బండ్ ( ఎల్లమ్మ గుండమ్మ చెరువు ) మున్సిపల్ ఆధ్వర్యంలో ఆధునికీకరణ పనులను పిల్లల పార్క్ తదిర అంశాలను హైకోర్టు జడ్జి కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జడ్జి హేమంత్ కుమార్ , కౌన్సిలర్లు పాగాల సోనీ శ్రీకాంత్, షాహిద సాబీర్ ఖాన్ ,పోతాని పురుషోత్తం, మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్ , సిబ్బంది పాల్గొన్నారు

## మండల స్థాయి క్రీడా పాఠశాలకు ఎంపికలు

**సూర్య ముత్తారం**

మండల స్థాయి క్రీడా పాఠశాలకు ఎంపికలు నిర్వహించబడునని మండల విద్యాధికారి దాసరి లక్ష్మి తెలిపారు. 2024 -25 విద్యా సంవత్సరానికి గాను క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి ప్రవేశం కోసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్తారం నందు ఈ నెల 24, 25 తేదీలలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి దాసరి లక్ష్మీ తెలిపారు. క్రీడా పాఠశాలల పోటీలో పాల్గొనేవారు ప్రస్తుతం 2024 - 25 విద్య సంవత్సరాలలో 4వ తరగతి చదువుతూ ఉండాలని తేదీ సెప్టెంబర్ 1, 2015 నుండి ఆగస్టు 31, 2016 సంవత్సరాల మధ్య కాలంలో జన్మించిన వారై ఉండాలని తెలిపారు. ఇట్టి ఎంపికలలో పాల్గొనే విద్యార్థులు 3వ తరగతి ప్రోగ్రెస్ కార్డు, ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్ తీసుకొని ఈ నెల 24న జడ్పీహెచ్ఎస్ ముత్తారం క్రీడా మైదానంలో ముత్తారం మండల కో-అర్డినేటర్ సయ్యద్ ఖాజాబీకి రిపోర్ట్ చేయాలని తెలిపారు. ఈ పోటీలలో ఎంపికైన విద్యార్థులు ఈ నెల 27, 28 తేదీలలో జిల్లా స్థాయిలో జరిగే (పెద్దపల్లి) ఎంపికలో ముత్తారం మండలం తరుపున పాల్గొంటారు.

## ఆదర్శ పాఠశాలలో విద్యా బోధనకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు విద్యను బోధించుటకు అర్హులైన విద్యావంతులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ తెలిపారు. ఇంటర్ కామర్స్ సబ్జెక్ట్ ,9,10, వ తరగతుల కు సాంఘిక శాస్త్రం గంటల ప్రాతిపదికన బోధించుటకు హెచ్ బి టి టీచర్ పోస్ట్ ఒకటి కి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పీజీ కామర్స్50%తో పాటు బీఈడీ అర్హత కలిగి ఇంగ్లీషులో బోధించ గలవారు ఈనెల 24వ న పాఠశాలలో జరిగే డెమోకు క్లాసులకు హాజరు కావాలన్నారు. పూర్తి వివరాలకు సెల్ నెంబర్ 9912287417 లో సంప్రదించాలన్నారు.

## ఊషన్నపల్లి గ్రామస్తుల రాస్తా రోకో

### -వివాదాస్పదమైన చెరువు మట్టి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం బస్టాండ్ ఆవరణలో అదే గ్రామ పరిధిలోని ఊషన్న పల్లి గ్రామస్తులు శనివారం సుల్తానాబాద్ కు వెళ్లే ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. గత రెండు రోజుల క్రితం ముదిరాజ్ గ్రామస్తులు కోణాల కుంటలోచెరువు మట్టి తీయకుండా గ్రామస్తులు అడ్డుకోవడంతో ముదిరాజ్ కులస్తులకు, గ్రామస్తులకు ఘర్షణ చోటుచేసుకుంది.దీంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. చెరువు మట్టి గ్రామంలో వివాదస్పదమైంది. గ్రామంలోని కోణాలకుంట చెరువు నుంచి ముదిరాజ్ కులస్తులు మట్టి తీసేందుకు ప్రయత్నించగా గ్రామ పంచాయతీ పరిధిలోని ఊషన్న పల్లి గ్రామస్తులు అడ్డుకోవడంతో ఇరు వర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది.ఊషన్నపల్లి గ్రామానికి చెందిన పశువులు, గొర్రెలు గంగారం గ్రామానికి రావద్దంటూ గంగారం ముదిరాజ్ సంఘం కులస్తులు పశువులను అడ్డుకోవడంతో ఊషన్నపల్లి గ్రామస్తులు కాల్వ శ్రీరాంపూర్- సుల్తానాబాద్ ప్రధాన రహదారిపై పశువులను రహదారిపై ఉంచి రాస్తారోకో చేపట్టారు.రాస్తారోకో తో వాహనాలు రహదారిపై భారీగా నిలిచిపోయాయి. సంఘటన స్థలానికి కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్ యాదవ్ తన సిబ్బందితో చేరుకొని ఇరు వర్గాలకు నచ్చజెప్పి శాంతింప చేశారు.

## పుట్ట మధు అనుచిత వ్యాఖ్యలు మానుకో

**సూర్య-పెద్దపల్లి టౌన్**



మంత్రి శ్రీధర్ బాబు కుటుంబంపై మాజీ ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్ పుట్ట మధు అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని యూత్ కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీపాద రావు దయాదాక్షిణ్యాలతో రాజకీయంగా ఎదిగిన పుట్ట మధుకు కోట్ల రూపాయల ఆస్తులు ఎక్కడి నుండి వచ్చాయని నిలదీశారు. అవినీతికి కేరాఫ్ గా ఉన్న పుట్ట మధుకు దుద్దిల్ల కుటుంభం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. కాళేశ్వరం ఎస్పైగా ఉన్న వ్యక్తి చర్యలకు కాంగ్రెస్ నాయకులకు ఏం సంబంధమని ప్రశ్నించారు. ఇకపై మంత్రి కుటుంబంపై అసత్య ఆరోపణలు చెస్తే ఊరుకునేది లేదని నాయకులు కాశిపాక ప్రశాంత్, కాంపెల్లి సతీష్, కల్వల సాగర్, ముష్క ప్రవీణ్, వేమన, రంజిత్, శంకర్, నర్సన్న హెచ్చరించారు.

## రైతాంగం కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ లక్ష్యం

**సూర్య సెంటినరీ కాలనీ**

రైతాంగం కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ లక్ష్యం అని కమాన్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి తెలంగాణ రాష్ట్ర మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పిసిసి అధ్యక్షులుగా రేవంత్ రెడ్డి లు వరంగల్ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మాట ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన మాటకు కట్టుబడి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు నిన్న క్యాబినెట్ లో చర్చించి 31 వేల కోట్ల రూపాయలను తెలంగాణ రైతాంగానికి ఏకకాలంలో 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయడానికి క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి విధివిధానాలతో ఆగస్టు 15వ తేదీ లోపల పూర్తి చేయనున్నారని అన్నారు. తెలంగాణ రైతాంగం కళ్ళల్లో ఆనందం చూడడమే తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన విధానమని, మరోసారి నిరూపణ చేసినందుకుగాను కమాన్పూర్ మండల కాంగ్రెస్ పక్షాన వారికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా మంత్రి శ్రీధర్ బాబు కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికారిక సమాచార హెూదాను కల్పించడం తోటి మంథని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి అరుదైన గౌరవం లభించిందని, ఇందుకు గాను మరొక మారు మంథని నియోజకవర్గ ప్రజల పక్షాన తెలంగాణ రాష్ట్రానికి దశా దిశా దిక్సూచిగా ఉన్నటువంటి మంత్రి శ్రీధర్ బాబు కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమాన్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాద్రపు శంకర్ చిగురు మొండయ్య చిక్కుల శ్రీనివాస్ కోళ్ల తిరుపతి గౌడ్, భూమన్న పాల్గొన్నారు

## కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రిని కలిసిన బీజేపీ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను కమాన్పూర్ మండల బీజేపీ నాయకులు కలిసి పుష్పగుచ్ఛము అందచేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బండి సంజయ్‌ని కలిసిన మండల బిజెపి నాయకులు

**సూర్య జూలపల్లి**

కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ తొలిసారిగా కరీంనగర్ విచ్చేసిన సందర్భంగా జూలపల్లి మండల బిజెపి నాయకులు శనివారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం బిజెపి మండల అధ్యక్షులు కొప్పుల మహేష్,నాయకులు గుడిపాటి సంతోష్ రెడ్డి,ఆవుల రాజు,తానే అశోక్,బొజ్జసంపత్,అజయ్,పొన్నం వెంకటేష్, సంగెం వేణుగోపాల్,గణవెన అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల పరస్పర అవగాహన కార్యక్రమం

**సూర్య తిమ్మాపూర్**



శ్రీ చైతన్య ఇంజనీరింగ్, కళాశాల, తిమ్మాపూర్ లో ఈరోజు ఎం.బీ.ఏ, ఎం.సి.ఏ 1 ఇయర్, II%ఇయర్ విద్యార్థుల పరస్పర అవగాహన కార్యక్రమం ను శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు రావాలని, వృత్తి పట్ల సమగ్ర విజ్ఞానం కలిగి ఉండాలని విద్యార్థులను కోరారు. తర్వాత శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వెంకటేశ్వర్లుమాట్లాడుతూ కళాశాల స్థాపించబడినప్పటి నుండి నాణ్యతతో కూడిన విద్యను అందించడం వలన విద్యార్థులు 100% ఉత్తీర్ణులు అవ్వడమే కాకుండా వంద శాతం ఉద్యోగ అవకాశాలు కూడా పొందుతున్నారని తెలియజేస్తూ మీరందరూ కూడా విద్య పైన అంకితభావం, నిబద్ధత కలిగి ఉన్నట్లయితే మీరు కూడా వివిధ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు పొంద గలరని తెలియజేశారు.అనంతరం ఎం.బీ.ఏ విభాగాధిపతి డాక్టర్ ఆర్ హరీష్ మాట్లాడుతూ కళాశాలలో ఉన్నటువంటి ల్యాబ్స్, లైబ్రరీ సౌకర్యాలను సద్వినియోగ పరుచుకోవాలని, క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ క్లాసులకు క్రమం తప్పకుండా హాజర అవ్వాలని విద్యార్థులను కోరారు. ఇంతవరకు గత సంవత్సరం 47 మంది విద్యార్థులు కార్పొరేట్ కంపెనీలలో గరిష్ట వేతన ప్యాకేజ్ 5.2 ఎల్ పి ఏ పొందుతూ కార్పొరేట్ కంపెనీలలో ఉద్యోగాలు పొందారు. కావున ఈ కరీంనగర్ లో శ్రీ చైతన్యఎంబీఏ కాలేజ్ సెట్టింగ్ బెంజ్ మార్క్ గా రూపొందింది. ప్రతి సంవత్సరం ఈ విధంగా ప్లేస్మెంట్లో అధిక శాతం విద్యార్థులుఉద్యోగాలు పొందుతున్నారు. చివరగా ఎంసీఏ విభాగాధిపతి ఎల్ ప్రియాంక విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, డాటా సైన్స్, గేమింగ్ ,యానిమేషన్, ఐ ఓ టి మొదలగు కోర్సులపట్ల కూడా సమగ్ర విజ్ఞానం కలిగి ఉండాలని మరియు క్లాసులకు క్రమం తప్పకుండా హాజరుకావాలని విద్యార్థులను కోరారు.ఇట్టి కార్యక్రమంలో పాలనాధికారి పారువెల్ల రామారావు, మీడియా ఇంచార్జ్ గొంటి రమేష్, వివిధ డిపార్ట్మెంట్ విభాగాధిపతులు, విభాగా అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మాట ఇచ్చి నిలబెట్టుకోవడం కాంగ్రెస్ తోనే సాధ్యం

## -ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీనివాస్

**సూర్య - కథలాపూర్**



ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని గంభీర్ పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము ఆద్వర్యంలో తాండ్రియాలలో నూతనంగా నిర్మించిన ఎరువుల గోదాంను అధ్యక్షుడు దాసరి గంగాధర్ తో కలసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫి కి క్యాబినెట్ ఆమోదం తెలిపిందని హర్షం వ్యక్తం చేశారు.రైతులకు కాంగ్రెస్ పార్టీ తోనే మేలు జరుగుతుందని,వారి సంక్షేమం కోస%శీ% ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ఇచ్చినా మాటకు కట్టుబడి డిసెంబర్ 12 2018 కు ముందు రుణాలు తీసుకున్న రైతులందరికీ ఏక కాలంలో రుణమాఫి చేస్తున్నామని తెలిపారు. అప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి వై ఎస్ రాజ శేఖర్ రెడ్డి హయంలో ఏక కాలంలో రైతులకు రూ: 68 వేల కోట్లను రుణమాఫి చేశామని, ఇపుడు రేవంత్ రెడ్డి ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫి రూ:31 వేల కోట్ల ను చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు బంధు ను కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా గా పేరు మార్చి గత కేసిఆర్ ప్రభుత్వం గుట్టలకు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, రోడ్ల కు ఇచ్చారని ఈ ప్రజ ప్రభుత్వం నిజమైన రైతులకు ఇస్తామని, దాని కోసం ప్రభుత్వం కమిటి వేసిందని అన్నారు. గతంలో రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిందని గుర్తు చేశారు. కథలా పూర్, మేడిపల్లి, బీమారం మండలాలకు త్రాగు ,సాగు నీరు అందించే కలిగోట సూరమ్మ చెరువు పనులు త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పారు.రాజకీయాలకతీతంగా మన ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళదామని అన్నారు.ఈ ప్రాంత ప్రజల పక్షాన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. రుణమాఫి పై ఇచ్చినా మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం, రైతు డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ఇచ్చినా మాటను నెరవేర్చిన సిఎం రేవంత్ రెడ్డి మాట ఇస్తే తప్పదని మరోసారి కాంగ్రెస్ పార్టీ నిరూపించిందని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులకు స్వీట్లు తినిపించారు. అనంతరం అదే గ్రామానికీ చెందిన గోపు మహేష్ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మరణించగా వారి కుటుంబ సభ్యులకు రూ: 5లక్షల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ భూమయ్య, వైస్ ఎంపిపి కిరణ్ రావు,తహశిల్దార్ ముంతాజ్ బూద్దీన్, ఎంపిడిఓ శంకర్,ఎంపీఓ ప్రవీణ్ కుమార్, డిసిఓ సత్యనారయణ, పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ శీలం మోహన్ రెడ్డి, కార్యదర్శి విజయ్, కాంగ్రెస్ నాయకులు తొట్ల అంజయ్య, అజీమ్ ,నాగరాజు , చెదలు సత్యనారాయణ, వెలిచల సత్యనారాయణ, గడిల గంగా ప్రసాద్,ఉరుమడ్ల చారి, జవ్వాజి చౌదరి,ఆకుల సంతోష్,వెగ్యారపు శ్రీహరి,అల్లూరి దేవారెడ్డి, భైర మల్లేశం, బజాజ్ మహేష్, కాటిపల్లి భూమరెడ్డి,ఆమేటి ప్రేమ్, నక్క నరసయ్య, జవ్వాజి రవి, ఆదిరెడ్డి, పోచంపల్లి ప్రేమ్,తదితరులు ఉన్నారు.

# కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిని కలిసిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

## -తమను రెగ్యులర్ చేయాలని వేడుకోలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రాష్ట్రవ్యాప్తంగా విద్యాశాఖలో భాగమైన సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని కోరుతూ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను శనివారం తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం (జేఏసీ) ఆధ్వర్యంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగులవలె అన్ని అర్హతలు ఉండి, రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ జిల్లా కలెక్టర్ చైర్మన్ ఉన్న కమిటీ చేసిన ఇంటర్వ్యూలలో కనబరిచిన ప్రతిపాదనంగా ఎన్నికైన తమకు గత 15 సంవత్సరాలుగా వివిధ హెూదాలలో చాలీచాలని వేతనాలతో అంకిత భావంతో ఒప్పంద ఉద్యోగులుగా పనిచేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస ఉద్యోగ భద్రత లేకుండా నిత్యజీవితంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నామన్నారు. ఈ క్రమంలో ఎంతో మంది ఉద్యోగులు పని ఒత్తిడితో మరణించారని గుర్తు చేశారు. ఇప్పటికైనా తమరు మమ్మల్ని గుర్తించి సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు మినిమం టైం స్కేల్ కల్పించాలని కోరారు. అలాగే ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు ఆరోగ్య బీమా ఐదు లక్షల సౌకర్యం కల్పిం చాలని కోరారు. అంతేకాకుండా మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 1080 రోజుల ప్రకృతి సెలవులు ఇవ్వాలని, 61 సంవత్స రాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం (జేఏసీ) నాయకులు జి.రవి చందర్, దీప్తి, మంజుల, శ్రీనివాస్ రమేష్, పరశురాములు, విద్య, మంగ, ఉమా, ధనలక్ష్మి, పాల్గొన్నారు.

# ప్రజలను చల్లగా చూడాలి..

## -ఎల్లమ్మ బోనాలలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పూజలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**

ప్రజలను చల్లగా చూడాలని రేణుక ఎల్లమ్మ తల్లిని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ప్రత్యేక పూజల అనంతరం వేడుకున్నారు. శనివారం హుజురాబాద్ మండలం కనుకులగిద్ద గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు బోనాలను తలపై పెట్టుకుని భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా ఆలయానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పూనకాలు వచ్చిన మహిళలను ప్రజలు వేడుకున్నారు. బోనాల సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఆయన సతీమణి పాడి శాలిని రెడ్డి లు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ పెద్దలు, ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని వినతి

**సూర్య, హుజురాబాద్**

పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిచిన తీన్మార్ మల్లన్నకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డికి హుజురాబాద్ నియోజకవర్గ తీన్మార్ మల్లన్న టీం ఇంచార్జ్ కొంగంటి రాజుకుమార్ విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంపై పోరాటం చేసిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అని, సమస్యలపై స్పందించే తీన్మార్ మల్లన్నకు మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా స్థానం కల్పించాలని కోరారు.

# అసంపూర్తి నిర్మాణాలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో స్టేడియం నిర్మాణ పనుల్లో జరుగుతున్న జాప్యంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గత ప్రభుత్వంలో విప్ గా ఉన్న పాడి కౌశిక్ రెడ్డి 10 కోట్ల రూపాయల వ్యయంతో స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. అనంతరం కొన్నాళ్ల తర్వాత కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి మైదానంలోని రెండువైపులా నిర్మాణాలు ప్రారంభించారు. మరోవైపు మెట్ల కోసం పునాదులు తవ్వారు. ప్రభుత్వం మారడంతో బిల్లులు ఆగాయని, కాంట్రాక్టర్ పనులను అసంపూర్తిగా మిగిల్చారు. మైదానంలోని రెండు వైపులా చేపట్టిన రెండు గదుల స్లాబ్ పడినప్పటికీ వాటి కింద ఉన్న రాడ్స్ తీయకపోవడం, మెట్ల కోసం తీసిన కందకాల్లో వర్షాలకు నీరు చేరడం జరిగింది. ప్రతిరోజు మైదానంలో వాకింగ్ చేసే వాకర్స్ కు, క్రీడలు ఆడే పిల్లలకు తీవ్ర ఇబ్బందిగా ఉంది. పిల్లలు ఆడుకుంటుండగా బాల్స్ పునాదిలో పడడం, అవి తీసుకోవడానికి పిల్లలు అందులోకి దిగడం, దీంతో పిల్లలకు గాయాలు కావడం పలు సార్లు జరిగింది. ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు పనులు త్వరగా పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# వైభవంగా శివ పార్వతుల కళ్యాణం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని బ్రాహ్మణ పల్లి గ్రామ శివారులో గల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం లో శనివారం శివ పార్వతుల కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ ఆలయ కమిటీ సభ్యులు కూచనపల్లి మల్లయ్య, సారయ్య, కుమార స్వామి లు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకురాగా వేద పండితుడు సతీష్ శర్మ మంత్రోచ్చారణలతో భక్తుల నడుమ డప్పు వాయిద్యాలతోవైభవంగా జరిగింది.ఈకార్యక్రమంలోగ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం

**సూర్య మల్లాపూర్**



రైతు సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎల్లాల జలపతి రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం భరతమాత కూడలి వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్యాబినెట్ సమావేశంలో రైతులకు ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయుటకు నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాటుపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల బాపురెడ్డి, పూండ్ర శ్రీనివాస్ రెడ్డి, బండారి రమేష్, నారాయణరెడ్డి ఉప్పులూరి సురేష్, లక్పతిరెడ్డి, నర్సారెడ్డి, గజ్జి గంగారెడ్డి, కోటగిరి ఆనంద్, నాగార్జున్, జమాల్, మహిపాల్, రాజేందర్, రఫీ, లక్ష్మీరాజం,నూతిపెల్లి రాజం, రాజేశం, రాఘవులు, సంతోష్, మల్లయ్య, లింభారెడ్డి, రాకేష్, ఎర్ర భూమయ్య, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

# జిల్లాపరిషత్ స్కూల్ నుంచి జాతీయ స్థాయికి...

## -ఇన్స్పైర్ మానాక్ పోటీలకు పవర్ లూమ్ క్లాత్ ఫోల్డింగ్ మెషీన్ ఎంపిక

## -సిరిసిల్ల ప్రభుత్వ స్కూల్ విద్యార్థి హేమంత్ ప్రతిభకు గుర్తింపు

## -అభినందించిన జిల్లా కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

తల్లిదండ్రులు, పవర్ లూమ్ కార్మికులు ఇబ్బందులు దూరం చేయాలనే ఆ విద్యార్థి ఆలోచనకు ఉపాధ్యాయుడి తోడ్పాటుతో రూపం వచ్చింది. పవర్ లూమ్ క్లాత్ ఫోల్డింగ్ మెషీన్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి దేశ రాజధాని లో చేపట్టనున్న పోటీలకు ఎంపికవడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి ఆ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు

**-కష్టాలను ఎలాగైనా దూరం చేయాలని...**

సిరిసిల్ల పట్టణం గణేష్ నగర్ కు చెందిన జక్కని జ్ఞానేశ్వర్, రూప కొడుకు హేమంత్ సిరిసిల్ల శివ నగర్ లోని కుసుమ రామయ్య బాలుర స్కూల్ పదో తరగతి చదువుతున్నాడు. నిత్యం తన ఇంట్లో పవర్ లూమ్ లపై ఉత్పత్తి అయిన బట్టలను మడత పెట్టేందుకు తన తల్లిదండ్రులు, సమీపంలోని కార్మికులు ఇబ్బంది పడుతున్నది చూసాడు. గంటల తరబడి బట్టను మడత పెడుతూ కాళ్లు, నడుము నొప్పులతో బాధపడే వారిని చూసి కన్నీటి పర్యంతమయ్యాడు. వారి కష్టాలను ఎలాగైనా దూరం చేయాలని ఎన్నో రోజులు ఆలోచించాడు. దీనిపై తన స్కూల్ లోని ఉపాధ్యాయులతో మాట్లాడాడు. వారి సలహాలు, సూచనల మేరకు దాదాపు రెండు నెలల పాటు



కష్టపడి రూ. రెండు వేలతో పవర్ లూమ్ క్లాత్ ఫోల్డింగ్ మెషీన్ ను చక్రాలు, చైన్స్, మోటార్, సెన్సార్ ను ఉపయోగించి తయారు చేశాడు. బట్టలు మడత పెట్టేందుకు గంట సమయం పడుతుండగా, ఈ యంత్రం సాయంతో కేవలం 10 నిమిషాల వ్యవధిలో పూర్తి చేయవచ్చని హేమంత్ చెప్పాడు.

**-కలెక్టరేట్‌లో ప్రదర్శన**

హేమంత్ తయారు చేసిన పవర్ లూమ్ క్లాత్ ఫోల్డింగ్ మిషన్ ఫిబ్రవరిలో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికకాగా, అప్పటి కలెక్టర్ అభినందించారు. అలాగే సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో హేమంత్ ఎగ్జిబిట్ ను ఏర్పాటు చేసి ప్రదర్శించారు. ఈ ఎగ్జిబిట్ ని టీ వర్క్స్ హైదరాబాద్ కి పంపించారు.

**-రాష్ట్ర స్థాయి నుంచి..**

హేమంత్ తయారు చేసిన ఎగ్జిబిట్ ను ఈ నెల 16, 17 తేదీల్లో హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో జాతీయ స్థాయి ఇన్స్పైర్ మానాక్ కు ఎంపికైంది. వచ్చే నెలలో ఈ పోటీలు నిర్వహించనున్నారు.

**-ప్రతిభ చూపిన విద్యార్థికి కలెక్టర్ అభినందన**

ప్రతిభ చూపిన విద్యార్థి జక్కని హేమంత్ ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం అభినందించారు. సిరిసిల్ల పట్టణంలోని కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన సిరిసిల్ల విద్యార్థి జక్కని హేమంత్, గైడ్ టీచర్ పాకాల శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో తయారుచేసిన పవర్ లూమ్ క్లాత్ ఫోల్డింగ్ మిషన్ ఎగ్జిబిట్ ఇన్స్పైర్ మానాక్ జాతీయ స్థాయికి ఎంపికైంది. నేతన్నల కష్టాలకు పరిష్కారం చూపేది గా తయారుచేసిన ఈ ఎగ్జిబిట్ గతంలో పలువురి మన్ననలు పొందింది. ఎగ్జిబిట్ జాతీయస్థాయికి ఎంపికవడంతో జిల్లా విద్యాధికారి ఏ రమేష్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకావత్ మోతిలాల్ విద్యార్థి హేమంత్ తో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను కలువగా, వారిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే అదనపు కలెక్టర్ పూజారి గౌతమి ఆ విద్యార్థిని అభినందించారు. జాతీయ స్థాయికి ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని కొనియాడారు.

# ఈనెల 26న స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశానికి ఎంపిక పోటీలు

**-ఎంఇఓ. బన్నాజీ.**

**సూర్య. ఇల్లంతకుంట.**

ఇల్లంతకుంట మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశానికి ఎంపిక పోటీలు ఈ నెల 26 న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించతలపెట్టినట్లు ఎం ఇ ఓ బన్నాజీ ప్రకటనలో శనివారం తెలిపారు. 2023-24 సం.లో 3 వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థిని, విద్యార్థులకు 4 తరగతి లో స్పోర్ట్స్ స్కూల్ లో ప్రవేశాలకు అర్హులని, 1.09.2015 నుండీ 31.08.2016 లోపు జన్మించి ఉండాలన్నారు. మండల స్థాయిలో ఎంపికైన వారికి 28 న జిల్లా స్థాయికి పంపనున్నట్లు తెలిపారు. మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక చైర్మన్ గా ఎం ఇ ఓ బన్నాజీ, కన్వీనర్ గా సి హెచ్ సంపత్ రావు, ఇల్లంతకుంట జడ్పీ హెచ్ ఎస్ పిజికల్ డైరెక్టర్లు కలిసి వ్యవహరిస్తారన్నారు. పూర్తి సమాచారం, సందేహాలు ఉండి వుంటే 9440639560 కి కాల్ చేసి నీవృత్తి చేసుకోవచ్చని తెలిపారు

# పార్టీ సభ్యుల కుటుంబాలకు బీమా భరోసా

## బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**సూర్య. ఇల్లంతకుంట.**



బిఆర్ఎస్ పార్టీ సభ్యుల కుటుంబాలకు భీమా భరోసా పార్టీ శ్రేణుల సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ ప్రధాన ధ్యేయమేనని మానకొండూరు బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ అన్నారు. శనివారం మండలంలోని పొత్తూర్ గ్రామానికి చెందిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి బిఆర్ ఎస్ పార్టీ నాయకుడు, సింగిల్ విండో డైరెక్టర్ గత గొద్ది నెలల క్రితంరోడ్డు ప్రమాదిం లో మృతి చెందగా అ కుటుంబానికి పార్టీ తరుపున ప్రమాద భీమా రూ.2లక్షల చెక్కును చెరుకు శ్రీనివాస్ బార్య చెరుకు మంగకు అందజేసారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరుకు శ్రీనివాస్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు. యువకుడు పార్టీకి చురుకైన కార్యకర్తను కోల్పోవడం చాలా బాదకరమన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్లా జిల్లా జడ్పి వైస్ చైర్మన్ సిద్దం వేణు, మండల పార్టీ అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, ప్యాక్స్ చైర్మన్ రొండ్ల తిరుపతిరెడ్డి, ఎంపిటిసిలు పట్నం అశ్విని శ్రీనివాస్, సావనపల్లి వనజ అనీల్, తాజా మాజీ సర్పంచ్ సిద్దం శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పసుల బాబు, గ్రామ శాఖ అధ్యక్షులు కదురు శేఖర్, సిద్దం నర్సయ్య, తంద్ర ఎల్లయ్య, శంకర్, దామెర కృష్ణకాంత్, తిరుపతి, సతీష్, మల్లారెడ్డి, తిరుమల్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్‌లో ఘనంగా ప్రాపిషియస్ డే వేడుకలు

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ లో శనివారం ఘనంగా ప్రాపిషియస్ డే వేడుకలు నిర్వహించారు. నూతనముగా వచ్చిన విద్యార్థుల కు అహ్వానం పలుకుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులను, విద్యార్థుల ను స్కూల్ కి ఆహ్వానించారు. గత సంవత్సరం ఐఐటీ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కరస్పాం డంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ ధరక్షన్ వసూపియా చేతుల మీదుగా మెడల్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఆట, పాట లతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కరస్పాండంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ ధరక్షన్ వసుపియా పాల్గొన్నారు.

# శునకం ప్రాణాలు కాపాడిన ఫైర్ సిబ్బంది

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి లో గత మూడు రోజుల క్రితం ఓ శునకం బావిలో పడింది. దానిని బయటకు తీయడానికి స్థానికులు ప్రయత్నించినా వీలు కాకపోవడంతో ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని శునకాన్ని బయటకు తీసి సంబంధించిన యజమానికి అప్పగించారు. ఈ సందర్భంగా కుక్క యజమాని ఫైర్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది ఎస్ఎఫ్ఓ కమలాకర్, రాజేంద్రప్రసాద్, శంకర్, యాదయ్య, రాజేశం, జీవన్ రెడ్డి, పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ మరమ్మతులకు కృషి చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు

## -25వ వార్డు కౌన్సిలర్ గూడూరి లక్ష్మీ-మధు

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ పరిధిలోని 25 వార్డులో గత 6 నెలలుగా చెక్కపల్లి రోడ్ లో సెంట్రల్ లైటింగ్ రాకపోవడంతో చీకటి వలన వార్డు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే స్పందించి, విద్యుత్ లైట్స్ మరమ్మతుల కోసం సంబంధిత అధికారుల కు మౌఖిక ఆదేశాలు జారీ చేయగా శనివారం సంబంధిత అధికారులు సెంట్రల్ లైటింగ్ విద్యుత్ మరమ్మతులు చేపట్టారని 25 వ వార్డు కౌన్సిలర్ గూడూరి లక్ష్మీ-మధు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెంట్రల్ లైటింగ్ మరమ్మతుల కోసం ప్రత్యేకంగా కృషి చేసిన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ కు వార్డు ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.

# ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్ల తనిఖీ చేసిన డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ రజిత

**సూర్య సిరిసిల్ల టౌన్**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి సుమన్ మోహన్ రావు ఆధ్వర్యంలో సిరిసిల్ల లోని ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లను డిప్యూటీ డీఎంహెచ్ ఓ,పి ఓ ఎం.హెచ్.ఎన్ డాక్టర్ రజిత తనిఖీ చేశారు. స్కానింగ్ సెంటర్లలో గర్భిణీల పూర్తి వివరాలను స్కానింగ్ చేయడానికి గల కారణాలను నమోదు చేయాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బాలయ్య, డీఈవో మహేష్ పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం

## -జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్

**సూర్య గంభీరావుపేట**



రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్ తెలిపారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏఈఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గంభీరావుపేట ప్రాథమిక సహకార సంఘం గజ సింగవరం కొత్తపల్లి తదితర గ్రామాలలో విత్తనాలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అమ్మకాలు కొనుగోళ్ల రికార్డులనుపరిశీలించారు. ఎరువులను



ఈపాస్ మెషిన్ ద్వారానే అమ్మాలని రసీదులు ఇవ్వాలని వరిలో కాంప్లెక్స్ కి బదులు డిఏపీ ఎరువులు వాడకం మంచిదని రైతులకు సూచించారు. అనంతరం నర్మాల గ్రామ రైతు వేదికలో నూతనంగా రైతుల కోసం ఏర్పాటుచేసిన విసి యూనిట్ ని సందర్శించారు. వీరి వెంట మండల వ్యవసాయ అధికారి జి వెంకటేష్ క్లస్టర్ ఏఈఓ లు అనూష గౌతమి రాకేష్ సాయి తేజ అజయ్ లు ఉన్నారు.

# ఆలూరు విద్యాసాగర్ రెడ్డిని సన్మానించిన ఆది

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ తిప్పాపురం పర్యటనకు వచ్చిన ప్రభుత్వ విప్, వేములవాడ నియోజ కవర్గం శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ శనివారం తిప్పాపురం రెడ్డి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన ఆలూరు విద్యాసాగర్ రెడ్డి కి అభినందనలు తెలియజేసి సన్మానించడం జరిగింది.

# మోసపూరిత వాగ్దానాలతో రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## -నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్

**సూర్య కోరుట్ల**

రాష్ట్రంలో మోసపూరిత వాగ్దానాలతో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వంమోసం చేస్తున్నదని నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలుపొంది శనివారం కోరుట్ల పట్టణానికి మొదటిసారిగా విచ్చేసిన ఆయనకు బిజెపి నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని కటకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీని అంది స్తానని ఎన్నికలకు ముందు చెప్పి కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కినదని ఇప్పుడు 2018 కంటే ముందు తీస కున్న వారికేఇస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమేనని అన్నారు. అలాగే తనను కోరుట్ల నియోజకవర్గంలో గత ఎన్నికల సందర్భంగా ప్రజలు 18 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఈసారి 30 వేల పైచిలుకు మెజారిటీ ఇచ్చింద న్నారు. అందుకు తనకు మద్దతు తెలిపి నా గెలుపు కు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపు తున్నాను అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని ,నన్ను బిజెపి పెంచిందని బిజెపిని నేను కూడా పెంచడం నా బాధ్యత అని అన్నారు. వచ్చే ఎన్నికలలో స్థానిక నాయకులకు మంచి అవకాశం ఉన్నదని రాజకీయంగా మీ సత్తా చూపి బిజెపికి ఎక్కువగా బలంగా నిలబడతారో వారికి నాయకత్వ అవకాశం ఉంటుందని రాజకీయంగా ఎదుగు తారని అన్నారు. కేంద్రం నుండి వచ్చే నిధుల వివరాలను ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించే విధంగా ఫ్లేక్సీ ల రూపంలో తెలియజేయాలన్నారు. నాయకులు ఇచ్చిన సలహాలను పాటిస్తూ ఎన్నికల కోడ్ రాకముందే స్థానిక సంస్థల ఎన్నికలకు అన్ని చర్యలు తీసుకోవాలని ఎన్నికల పనుల్లో నాయకులంతా సిద్ధంగా ఉండాలన్నారు. ఎలాంటి సలహాలు కావాలన్నా తనను కలిసి సలహాలు తీసుకోవాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో జిల్లా పరిషత్ చైర్మన్ తో పాటు ఎంపీపీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు ,సర్పంచ్లు, ఎంపీటీసీలను అధిక శాతం గెలిపించుకోవడం తన బాధ్యత అని అన్నారు. తాను నియోజకవర్గ పర్యటనలో భాగంగా వచ్చినట్లయితే తనకు శాలువాలు, బొకేలు ఇవ్వకుండా నోటు పుస్తకాలు ఇస్తే ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోగ శ్రావణి, జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు రుద్ర శ్రీనివాస్, డాక్టర్ రఘు, కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ సుఖేందర్ గౌడ్ పట్టణ అధ్యక్షుడు బింగి వెంకటేష్, కౌన్సిలర్లు పెండెం గణేష్, మాడవీని నరేష్ ,మండల అధ్యక్షుడు పంచిరి విజయ్, కలాల సాయిచంద్ ,మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ తుకారాం గౌడ్, తోట లింగారెడ్డి ,ఇందూరి తిరుమల వాసు ,అంబల్ల సుదర్శన్ ,చిరుమళ్ళ ధనుంజయ్ ,మాడవేణి మహేషగౌడ్ ,యాదగిరి బాబు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక ట్రాక్టర్ల వేగానికి కళ్ళేమెది...?

## -ఇసుక ట్రాక్టర్ల మితిమిరిన వేగం....!నువ్వా..? నేనా..? - ఇసుక మాఫియాకు రోడ్డు ప్రామాణికాలు చెల్లవా....!

## -భయాందోళనలో గ్రామీణులు..!

**సూర్య గంభీరావుపేట**

అసలే అక్రమంగా తరలిస్తున్న ఇసుక.. ( పర్మిషన్ ఒకటి -ట్రిప్పులు నాలుగు )ఆపై అతివేగం.. అనుభవంలేని డ్రైవర్లు , (మైనర్లు) లైసెన్స్ లేకుండా.. సెల్ ఫోన్ మాట్లాడుతూ నువ్వా? నేనా..? అన్నట్టు ఓవర్ స్పీడ్ తో ఓవరటెక్ చేస్తూ ఇష్టా రాజ్యమైన డ్రైవింగ్‌తో నడపడం వలన ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మితిమీరిన వేగం ప్రజలకు ప్రాణసంకటంగా మారుతోంది. వేగంగా దూసుకొస్తున్న వాహనాలతో ఎప్పుడు ఏం జరుగుతుందో..? అన్న అభద్రతాభావంలో ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. ఇటీవల ఇసుకను రవాణా చేస్తున్న ఓ ట్రాక్టర్ ఈ మధ్యకాలంలో ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి సమీపంలో ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.సిరిసిల్ల, వెంకటాపూర్, ఆవునూర్ మానేరు వాగు, మల్లుపల్లె వాగు నుంచి ఇసుక, గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలకు మితిమీరిన వేగంతో రవాణా చేయడం వలన అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆ వాహనాల వేగానికి ప్రజలు దూరంగా పరుగెత్తాల్సి వస్తుందే తప్ప డ్రైవర్లు మాత్రం వేగాన్ని నియంత్రించడం లేదు.అడ్డు అదుపులేకుండా వేగంగా ప్రయాణిస్తున్న వాహనాలపై రవాణా శాఖ కొరడా ఝులిపించాల్సి అవసరం ఉన్నా.. ఆ దిశగా ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదు. అడపాదడపా తనిఖీలు చేస్తూ వదిలేస్తుండటంతో భయం లేకుండా పోతోంది. లైసెన్స్‌లు లేకుండా వాహనాలను నడుపుతున్నా చర్యలు లేకపోవడంతో దర్జాగా డ్రైవింగ్ చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లు బోల్తా పడ్డ ఎలాంటి చర్యలు లేకపోవడంతో అతి వేగానికి కళ్లెం పడటం లేదని గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇసుక ట్రాక్టర్లు మితిమీరిన వేగంతో ప్రయాణిస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్న రెవెన్యూ పోలీస్ మైనింగ్ అధికారులు కళ్ళే ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న నిలువరించలేకపోతున్నారు. అధికారులు ఎక్కడ చూస్తారో నన్న భయంతో ఇసుక అక్రమ రవాణా దారులు ట్రాక్టర్ల స్పీడును పెంచుతూ ఇతరులకు ఇబ్బంది కలిగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక ట్రాక్టర్ల ఓవరు స్పీడ్ కు కళ్లెం వేయాల్సిందిగా



మండల ప్రజలు కోరుతున్నారు.

**- ఇసుక ట్రాక్టర్ల వేగాన్ని నియంత్రించండి..**

ఇలాంటి అనుమతి లేకుండా ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ఎవరికంట పడకుండా ప్రధాన గల్లి రోడ్లలో కూడా మితిమిరిన వేగంతో నడుపుతున్నారు. కనీసం ఇన్సూరెన్స్ కూడా ప్రభుత్వానికి చెల్లించకపోవడంతో ప్రమాదం జరిగితే బాధితుడు నష్టపోతున్నాడు. సరైన దారి గుండా వెళ్తున్నప్పటికీ అతివేగంతో డీ కొట్టడంతో ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని, ఇసుక ట్రాక్టర్ల యజమానులను పిలిపించి ట్రాక్టర్ల వేగాన్ని నియంత్రించలని స్థానికులు కోరుతున్నారు.

# తీరు మారకుంటే చర్యలు తప్పవు.....

- నకిలీ గల్ఫ్ ఏజెంట్లకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరిక
- గల్ఫ్ వెళ్లే వారిని మోసం చేసే ఏజెంట్ల పై జిల్లా పోలీస్ ప్రత్యేక నజర్.
- జిల్లాలో నకిలి గల్ఫ్ ఏజంట్ల పై 34 కేసులలో 58 మందిపై కేసులు నమోదు.



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లు తమ తీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ జిలాల్లో నకిలి గల్ఫ్ ఏజెంట్ల మోసాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. జిల్లా నుంచి ఉపాది నిమిత్తం గల్ఫ్ వెళ్ళేవారు నకిలీ ఏజెంట్లకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని, ఇమ్మిగ్రేషన్, చట్టబద్ధత ఉన్నవారి నుంచి వీసాలు పొందాలన్నారు.ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘించి గల్ఫ్ మోసాలకు పాల్పడుతున్న వారు తమ వైఖరి మార్చుకోకపోతే కఠిన చర్యలు చేపడతాం అన్న ఆయన , జిల్లాలో గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోయిన బాధితుల ఫిర్యాదు చేస్తే తక్షణమే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మోసాలకు పాల్పడుతున్న నకిలీ ఏజెంట్ల పై జిలాల్లో గత సంవత్సరం 34 కేసులలో 38 మందిని అరెస్ట్ చేసి 09 మందిని జైలుకి తరలించడం జరిగిందని, ఈ సంవత్సరం 34 కేసులలో 58 మందిని అరెస్ట్ చేసి ఇద్దరిని జైలుకు తరలించడం జరిగిందని ఎస్పీ వివరించారు. ఉపాధి కోసం గల్ఫ్ వెల్లేవారు నకిలి ఏజెంట్లను ఆశ్రయించి మోసపోవద్దని, గల్ఫ్ దేశాలకు వెళ్ళు వారు లైసెన్స్ కలిగి ఉన్న ఏజెంట్లను మాత్రమే ఆశ్రయించలన్నారు. గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు లైసెన్స్ గల ఏజెంట్ల వివరాలు తెలుసుకొనుటకు జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్ 8712656411కు, లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించవచ్చని సూచించారు.

# భక్తులతో కిటకిటలాడిన ధర్మపురి క్షేత్రం

**సూర్య ధర్మపురి**



ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. జేష్ఠ శుద్ధ పౌర్ణమి శనివారం సందర్భంగా శ్రీ స్వామి వారిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ముందుగా పవిత్రమైన గోదావరి నదిలో స్నానం ఆచరించిన భక్తులు స్థానిక దైవమైన శ్రీ యోగ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అనుబంధ దేవాలయములైన శ్రీ ఉగ్ర నరసింహ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయములను వారు దర్శించుకున్నారు. దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, రేనవేషన్ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు.

# దామేర చెరువులో వలకు చిక్కిన వింత చేప

**సూర్య శంకరపట్నం**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో మొలంగూర్ గ్రామంలోని దామెర చెరువులో శుక్రవారం నాడు చేపల కోసం వల వేసిన కొంతమందికి వింత చేప చిక్కింది.ఈ చేపను చూసేందుకు స్థానికులు ఆసక్తి చూపుతున్నారు. సాధారణంగా అక్వేరియంలో పెరిగే ఈ చేప దురదృష్టవశాత్తు చెరువుల్లో చేరింది. సక్కోస్ క్యాట్ ఫిష్ గా పిలవబడే ఈ చేప ఇతర చేపలను భారీగా ఆహారంగా తీసుకుంటుంది.దీని శాస్త్రీయ నామం పేటరీగోప్లిచిస్ మల్టీరాడియటస్. లోరికారిడే కుటుంబానికి చెందిన ఈ చేప వాజాలు రెక్కలను పోలి బలంగా ఉంటుంది.సాధారణంగా ఈ చేపలు మంచి నీటి వరద ప్రవాహల్లోను, బురద అడుగు భాగంలోను కఠినమైన వాతావరణాల్లో కూడా మనుగడ సాధిస్తుంది.గరిష్టంగా 50 సెంటీమీటర్ల పొడవు పెరుగుతుంది.

# కేంద్ర సహాయ మంత్రికి మున్నూరు కాపు ఉద్యోగుల సన్మానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ మున్నూరు కాపు ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సంఘం కరీంనగర్ జిల్లా తరపున రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు బాల శ్రీనివాస్ పటేల్ ఇట్యాల వెంకట కిషన్ పటేల్ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వీర బుచ్చయ్య పటేల్ ,కామ సతీష్ పటేల్ , రాష్ట్ర నాయకులు ఏనుగుల సత్యనారాయణ పటేల్, మామిడి రమేష్ పటేల్, నేతి మంగమ్మ పటేల్, జిల్లా నాయకులు శ్రీగిరి శ్రీనివాస్ పటేల్, గాజె నాగులు పటేల్, కిషన్ పటేల్, పెరిక నరసయ్య పటేల్ ,నామ్ పవన్ పటేల్, పుల్లెల సుధీర్ పటేల్ ,శ్రీహరి పటేల్ పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ కమీషనర్‌గా ప్రఫూల్ దేశాయ్ భాధ్యతలు స్వీకరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం రోజు లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ ప్రఫూల్ దేశాయ్ కమీషనర్‌గా పూర్తి అదనపు బాధ్యత లు స్వీకరించారు. సాయంత్ర కమీషనర్ చాంబర్‌లో నగరపాలక సంస్థ లోని వివిధ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. నగరపాలక సంస్థ పరిపాలన,పలు అభివృద్ధి అంశాల పై అధికారులతో చర్చించారు.

# ముంపు ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ.. మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ

**సూర్య సిరిసిల్ల టౌన్**

పురపాలక సంఘ అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి కోసం పలు అంశాలను ఆమోదించారు.జిందం కళ అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించగా ఇందులో 16 అంశాలను సభ్యులు చర్చించి ఆమోదించారు.ఈ సందర్భంగా పురపాలక సంఘ అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ ప్రజల అవసరాలను,పురపాలక సంఘ వార్డుల అభివృద్ధినీ దృష్టిలో ఉంచుకుని రూపొందించిన 16 అంశాలతో పొందుపరిచిన ఎజెండాను ఈ సాధారణ సమావేశంలో ప్రవేశపెట్టగా పాలకవర్గ సభ్యులతో చర్చించి మొత్తం అంశాలను సాదరణ సమావేశంలో ఆమోదించుకోడం జరిగిందని అన్నారు.ఇందులో ముఖ్యంగా రాబోయే వర్ష కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి వరద నీటి సమస్యలు ఏర్పడకూడదని తగు



చర్యలు చేపట్టడంలో భాగంగా కొత్తచెరువు మత్తడి నుండి శ్రీనగర్ కాలనీ ద్వారా పోవు కచ్చ కాలువలో షిల్టు తొలగించుట,నెహ్రూ నగర్ నుండి శాంతినగర్ వరకు గల ప్రధాన మురికి కాలువలో షీల్ట్ తొలగించుటకు,కొత్తచెరువు నుండి కొత్త బస్టాండ్ వరకు గల మురికి కాలువలో షీల్ట్ తొలగించుటకు, వెంకంపేట ధోబి ఘాట్ నుండి కొత్తచెరువు వరకు గల మురికి కలువలో మురికిని తొలగించుటకు ప్రత్యేకంగా నిధులు వెచ్చించినట్లు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భూగర్భ జలమట్టాన్ని పెంచే విధంగా ప్రభుత్వ కార్యాలయాలను మున్సిపల్ ఓపెన్ ప్లేసులలో పార్కులు ఇతర పబ్లిక్ ప్లేస్లలో వర్షపు నీటి నిలువ నిర్మాణాలు చేపట్టుటకు దాదాపు 12 లక్షల రూపాయల ప్రత్యేక నిధులను కూడా కేటాయించడం జరిగిందని అన్నారు.మరోవైపు బిజెపి కౌన్సిలర్ నేటి ఎజెండా అంశాన్ని తప్పు పట్టారు.పట్టణ అభివృద్ధికి నిధులు వెచ్చిస్తున్నారే తప్ప అభివృద్ధి మాత్రం చేయడం లేదని అన్నారు. వర్షాకాలం వస్తే చాలు ప్రజలు ఇండ్లలో ఉండే పరిస్థితి లేదని దీనిపై ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు.వారికి నచ్చిన వారికే వార్డులలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు నిధులు వెచ్చించుకుంటున్నారని పట్టణంలోని అన్ని వార్డులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ డి.లావణ్య,వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్,కౌన్సిలర్ సభ్యులు,కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల ఆకస్మిక దాడులు

**- ఎనిమిది మంది అరెస్ట్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు సిరిసిల్ల రూరల్ సీఐ సదన్ కుమార్ తెలిపారు. అంబేద్కర్ నగర్ కు చెందిన సిరిగిరి చిన్న నర్సయ్య ఇంట్లో డబ్బులు పందెం పెట్టుకుని రహస్యంగా పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు శుక్రవారం రాత్రి పోలీసులు ఆకస్మికంగా దాడి చేశారు. పేకాట ఆడుతున్న సిరిగిరి చిన్న నర్సయ్య,తుమ్మ రాజు,గుండ సతీష్,వంగ వెంకటేశం,బూర్ల అమర్నాథ్,బొగ్గుల రాజేందర్,బిజ్జిగా పరశురాములు,పెరుమాండ్ల ప్రవీణ్ లను అరెస్టు చేయడంతో పాటు 19,000 రూపాయల నగదు,7 మొబైల్ ఫోన్స్, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సి.ఐ సదన్ కుమార్ వెల్లడించారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ కొంతమంది చెడు వ్యసనాలకు అలవాటు పడి చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతు ఆభరణాలు, వాహనాలను తాకట్టు పెడుతూ కుటుంబాలను సర్వనాశనం చేసుకుంటున్నారని అన్నారు. సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిత్యం పోలీస్ ల ఆధ్వర్యంలో పేకాట స్థావరాలపై నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు నిరహిస్తామని ఎవరైన, గ్యాంబ్లింగ్, బెట్టింగ్, పేకాట వంటి జూదాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటమని హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాష్ట్ర రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయించడాన్ని హర్షిస్తూ సిరిసిల్లాలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేక నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేస్తామని మంత్రివర్గ సమావేశం నిర్ణయించడాన్ని హర్షిస్తూ సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్,ఆది శ్రీనివాస్, చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ అని గత ప్రభుత్వాలు రైతులకు రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన 6 గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతుందన్నారు.ప్రతిపక్ష పార్టీలు విమర్శలు మానుకొని ఇచ్చిన హామీల నెరవేరుస్తున్న కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, సంగీతం శ్రీనివాస్,గడ్డం నరసయ్య,ఆకునూరి బాలరాజు,సూరదేవరాజు,వైద్య శివప్రసాద్,మ్యాన ప్రసాద్, కాముని వనిత,వెలుముల స్వరూప, రాగుల జగన్,ఏళ్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పెరిక సంఘం అధ్యక్షులుగా మెంగని రవి

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక పురగిర క్షత్రియ పెరిక సంఘం నూతన కార్యవర్గాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా పెరుక సంఘ అధ్యక్షులు మార్త సత్తయ్య చందుర్తి సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు ఎన్నుకున్నారు ఎన్నికల నిర్వహకులుగా లింగాల లింగయ్య వ్యవహరించగా ఓటింగ్ పద్ధతి ద్వారా నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా మెంగనిరవిని ఎన్నుకొనగా ఉపాధ్యక్షులుగా మార్త బలరాం ప్రధాన కార్యదర్శిగా లింగాల తిరుపతి కోశాధికారిగా కట్ట రాములు కార్యవర్గ సభ్యులుగా తిప్పని ప్రభాకర్ లింగాల శంకర్ మార్త లక్ష్మీరాజ్యం మర్రి మల్లేశం మరి రాజయ్య మర్రి లక్ష్మయ్య పోతరాజు రాజేశం లక్కర్స్ రాములు మెంగని హనుమాన్లు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని మార్త సత్తయ్య తిప్పని శ్రీనివాసులు శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పెరుక సంఘతాజా మాజీ అధ్యక్షులు మార్త మల్లేశం ఉపాధ్యక్షులు ఈర్నం బాబు సంఘ నాయకులు షిరిడి మల్లేశం పోతరాజు రవి మేడిశెట్టి శంకర్ దేవుడు మల్లేశం మర్రి భూమరాజు యమహారాజు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మహిళలపై పెరుగుతున్న అరాచకాలను అరికట్టాలి...

**-నేదునూరి జ్యోతి**

**సూర్య సిరిసిల్ల టౌన్**



మహిళలపై పెరుగుతున్న హింసను అరికట్టాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని,మరోవైపు చట్టాలను కఠిన తరం చేయాలని మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి అన్నారు.ఇటీవల కాలంలో మహిళలపై, పసి పిల్లలపై విపరీతమైన హింస,అత్యాచారాలు పెరిగిపోయాయని వీటిని అరికట్టడానిలో ప్రభుత్వాలు విఫలమైనాయని జ్యోతి విమర్శించారు.తెలంగాణ మహిళా సమాఖ్య రాజన్న సిరిసిల్ల సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం సిరిసిల్ల జిల్లా సిపిఐ కార్యాలయంలో రోజా అధ్యక్షతన ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి హాజరై మాట్లాడుతూ వరుస సంఘటనలతో మహిళలు బెంబేలెత్తిపోతున్నారని,మద్యం మత్తులో మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయని కఠిన శిక్షలు లేకపోవడం వలన రెచ్చిపోతున్నారని అన్నారు.సరైన శిక్షలు లేక వందల కేసులు పెండింగ్లో ఉంటున్నాయని ఈ కేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మహిళలకు 2500 పెన్షన్లు కళ్యాణ్ లక్ష్మి పథకం ద్వారా తులం బంగారం, అర్హులైన పేదలకు పక్కా ఇల్లు,కొత్త రేషన్ కార్డులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటిసి ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్మం,జుల,లక్ష్మి,సత్తవ్వ, ప్రేమలత,మనెవ్వ,పుష్పలత,రామవ్వ,లక్ష్మి, నంసమ్మ, యశోద,తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు...

**- జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్..**

**సూర్య గంభీరావుపేట**



ఆయిల్ ఫామ్ సాగు తో రైతులకు అధిక లాభాలు వస్తాయని జిల్లా వ్యవసాయ అధికారి వి భాస్కర్ తెలిపారు. శనివారం గంభీరావుపేట మండలంలోని కొట్టె అంజయ్య అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ తోటను సందర్శించారు. వేరుశనగ పెసర మినుము నువ్వులు పొద్దు తిరుగుడు తదితర అంతర్ పంటల ద్వారా ఆదాయం పొందవచ్చు అన్నారు.రైతుకు తగిన సలహాలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.వెంకటేష్,ఏఈఓ లు అనూష గౌతమి రాకేష్ సాయితేజ అజయ్ తదితరులు ఉన్నారు.

## మత్తడి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి

**సూర్య. ఇల్లంతకుంట**



మండలంలోని కందికట్కూరు గ్రామ పరిధిలోని రంగంపేట చెరువు మత్తడి మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిపి వుట్కూరి వెంకట రమణారెడ్డి అన్నారు. శనివారం ఆయన మత్తడి మరమ్మత్తుల పనులను ఆకస్మికంగా పరిశీలించారు.నాణ్యత ప్రమాణలు పాటిస్తూ కొద్ది రోజుల్లోనే పనులను పూర్తి చేయాలన్నారు.ఆయన వెంట నాయకులు న్యాత అశోక్,గ్రామ యూత్ సభ్యులు, తదితరులు వున్నారు.

## కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిని కలిసిన బిజెపి నాయకులు

**సూర్య. ఇల్లంతకుంట**



కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కూమార్ ను శనివారం పార్టీ కార్యాలయం లో మండల బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందజేసి, శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు.వీరిలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి తిప్పారపు శ్రావణ్,బీజేవైఎం అధ్యక్షులు వడ్డేపల్లి శ్రీకాంత్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి పల్లె సాయి ప్రసాద్ రెడ్డి, తదితరులు వున్నారు.

## చొప్పదండి మండల స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు

**సూర్య. చొప్పదండి**

తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో హకింపేట, కరీంనగర్, ఆదిలాబాద్ లో నిర్వహించే స్పోర్ట్స్ స్కూల్ లో 4 వ తరగతి కొరకు విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు వివిధ స్థాయిలలో నిర్వహించ బడుతాయని మండల విద్యా అధికారి ఏ. వేణు కుమార్ తెలిపారు.చొప్పదండి మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు ఈ నెల 25 మంగళవారం న స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ( బాలురు )మైదానంలో ఉదయం 10గంటలకు నిర్వహించబడుతాయని తెలిపారు.ఈ పోటీలకు అర్హులు 1) ఈ విద్యా సంవత్సరం 4 వ తరగతి చదువుతూ ఉండాలి 2)పుట్టిన తేది 2015,సెప్టెంబర్ 01 నుండి 2016,ఆగష్టు, 31 మధ్య ఉండాలి 3)స్కూల్ బోనిఫాయిడ్,ఆధార్ కార్డు, 3 వ తరగతి ప్రోగ్రెస్ కార్డు తీసుకొని రావాలి 4) 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తేవాలి. ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థులు ఫిజికల్ డైరెక్టర్ కె. కృష్ణ,8328476506 నంబర్ లో సంప్రదించాలని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయిలో ఈ నెల 27 న జరిగే ఎంపిక పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

## మండల వ్యాప్తంగా బీర్ల కృత్రిమ కొరత

**-బెల్ట్ షాపులకు సరఫరా వినియోగ దారులకు మొండి చేయి**

**-వైన్ షాపుల పై నియంత్రణ లేని ఎక్సైజ్ శాఖ**

**సూర్య ఎండపల్లి**



మండల వ్యాప్తంగా వైన్ షాపులో నిర్వాహకులు బీర్లు కృత్రిమ కొరత సృష్టిస్తూ బెల్ట్ షాపులకు సరఫరా చేస్తూ మందు బాబుల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నారు.
మండల వ్యాప్తంగా మూడు వైన్ షాపులు ఉన్నా మధ్యాహ్నం వరకు మందు బాబులకు ఒక్క బీరు దొరకని పరిస్థితి ఉంది. ఇక బ్రాండెడ్ బీర్ల పరిస్థితి మామూలే, వైన్ షాపులకు సాయింత్రం వరకు లిక్కర్ గోదాం నుండి సరుకు వచ్చినా వినియోగ దారులకు అమ్మకుండా అడ్డదారిలో ఒక్కో బీరు పై ఎమ్మార్పీ పై 5 నుండి 10 రూపాయాల అదనపు చార్జీ తో అడ్డ దారిలో తరలిస్తున్నారు. వైన్ షాప్ లో మధ్యాహ్నం నుండి మందుబాబులకు బీర్లు దొరకని పరిస్థితి 50 రూపాయలు అదనంగా చెల్లించి బెల్ట్ షాప్ లో కోనుగోలు చేయటం తో బెల్టు షాపుల వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతుంది. మరో వైపు వైన్ షాపులలో బీర్లను రిజర్వ్ చేసి అయిన వారికీ మాత్రమే నిర్వాహకులు విక్రయించే పరిస్థితి నెలకొంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు వైన్ షాపు యజమానులపై తక్షణ చర్యలు తీసుకోవాలని బెల్ట్ షాపులను నియంత్రించాలని మండల ప్రజలు కోరుతున్నారు.